Regd. No. R. 18
విడిప్రతి 30 పైసలు
శుక్రవారం 27-7-73

"ఆల్‌విటాల్"
నరముల పటుత్వము, రక్తపుష్టి, శిరశ్శక్తి కలిగించి నూతన తేజస్సు నొసంగును.
220 మి. లీ. రూ. 5-90 లు
450 మి లీ. రూ. 10-90 లు
అన్ని మందులషాపులలోను దొరకును.
☞ కోరినవారికి కేటలాగు ఉచితం
ఏ. యస్. ఫార్మా,
రాయాజీవీధి - నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 29

29-7-73 ఆదివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
ఉదయం ఆటతో ప్రారంభం
"BARQUERO"
ఛాలెంజి పిస్టల్ రౌడి
లివాన్‌క్లిఫ్, కెర్విన్‌మాథ్యూస్ నటించిన (కలర్) చిత్రం.

నీలం సంజీవరెడ్డిగారు కొత్తకాంగ్రెస్‌లో చేరుతారా?



జామపండు రాలుతుందా?
జాతకం మారుతుందా?

- ఉభయప్రాంతాల వేర్పాటువాదులకు ఢిల్లీనుండి మరొక పిలుపురావచ్చు
- ఈసారి కాంగ్రెస్‌అధ్యక్షుడు డాక్టరుశర్మ హైదరాబాదు సందర్శించవచ్చు
- నాయకుని ఎన్నిక సామరస్యంగానే జరిగిపోవచ్చు
- పిసిసి అధ్యక్షతకు విజయభాస్కర రెడ్డి అభ్యర్థి కావచ్చు

దేశానికి మంచిచెడు రెంటిలో ఏది కలిగినా అది కాంగ్రెసు, కాంగ్రెసు నాయకులలో ఐక్యతా నైక్యతల వలననే అనేది ఇంకొకసారి రుజువు అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమాలకు అదే కారణం; బీహారు, గుజరాత్, మధ్య ప్రదేశ్‌లలో మంత్రివర్గాల సంక్షోభానికి కారణం అదే. వస్తున్న మార్పులకు ప్రతిఘటన కల్పిందా లనుకొనే వ్యక్తుల, నాయకుల ఆరాట ఫలితమే ఇది. ప్రళయ ఝంఝామారుతంగా వచ్చిపడుతున్న కాంగ్రెసు వాదుల స్పర్ధలలో కాంగ్రెసు, కాంగ్రెసు నాయకత్వమే కొట్టుకొని పోతుందని రాజకీయ జ్యోతిష్కులు ఊహిస్తున్న సమయంలో ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ వైదుష్యం ప్రదర్శిస్తూ తాత్కాలిక యుద్ధ విరామమును ప్రకటించింది. తత్ఫలితమే ఆ మూడు రాష్ట్రాలలో కలిగిన సర్దుబాట్లు; మంత్రిత్వాలు యథాతథంగా సాగడం; పైనూరుకు ఉపద్రవం తప్పడం.

ఈ యుద్ధ విరామ సంధి ప్రభావం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపైకూడా ప్రసరిస్తుందని రాబోయే కొద్దికాలంలో ప్రస్ఫుటం అవుతుంది. పార్లమెంటు సమావేశాల్లో మన సమస్యకు తుది పరిష్కారం ప్రకటితం కాగలదనేది దుర్లభం. కాని బ్రహ్మానందరెడ్డిగారు చేసిన కృషి ఫలించే సమయం ఆసన్నమయింది; ఈ విషయంలో రఘురామయ్యకూడా దానికే సమర్థించడానికి పూనుకున్నారు. సామరస్య సాధనలో ఆవైక్యతకూడదనుకొని కూడ బలుక్కున్నారు.

పోతే కేంద్రనాయకులు పరిష్కార మార్గాన్ని ఎప్పుడు ప్రకటిస్తారా అని అందరూ ఆతృతచూపుతున్నారు. ఇంకా ఆలస్యం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఆందోళన అసలుస్వభావాన్ని కేంద్రనాయకులు గ్రహించారు. ఇక్కడకూడా రాష్ట్ర కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకత్వంపై తిరుగుబాటుకు ప్రాంతీయభావాలు ప్రేరణ శక్తినిచ్చాయి. అందుకే యీసమస్యకు పరిష్కారమార్గం లభించినా అమలుచేయడానికి హెచ్చువ్యవధి పడుతుంది. ఉత్తరాది రాష్ట్రాలలోఅయితే పార్టీలో అంతఃకలహాలే కనుక ఒక్కొక్క రాష్ట్రానికి ఒకొక్క విధానం అవలంబించినా శీఘ్రంగా అమలుచేయగలిగింది, ఒకవిధంగా విభిన్న వర్గాలమధ్య సఖ్యతను నెలకొల్పగలిగింది కేంద్రనాయకత్వం.

ఆంధ్రసమస్యకు పైకిచెప్పే కారణం వేరవడంచేత పరిష్కారం సులభంకాలేదు. ఒకవ్యక్తి కప్పనుమింగుతున్న పామును చూసిన మహర్షి పరిస్థితిలో వున్నారు కేంద్రనాయకులు. వదిలించమంటున్న కప్ప ఒకవైపు; మింగేస్తాను అంటున్న పాము మరొకవైపు. ఏంచేయాలి? వదలమంటే పాము బుసలుకొడుతుంది, పూనుకుంటే కప్పకోసం ప్రాంతీయభేదాలు రాకపోతే, ఒక్క పి.వి. నాయకత్వంపై తిరుగుబాటే అయివుంటే, రాజకీయంగానేఅయితే దానికి పరిష్కారం చాలాకాలం క్రితమే సులభసాధ్యమయేది. అందుకనే యీసారి చేసే పరిష్కారమేదయినా ఇంకొకసారి ప్రాంతీయకారణాలుగా తగాదాలు రాకుండా ఉండేట్లు చేయాలనే ప్రయత్నంలో కేంద్ర నాయకులు నిమగ్నులయారు.

ఉభయప్రాంతాలకు ఆమోదయోగ్యమయిన పరిష్కారమార్గం అంటూ పుట్టడానికి కారణం అదే. ఢిల్లీనుండి తిరిగి వచ్చిన రాజారాం మళ్లీ ఈ విషయం చర్చించడానికి కేంద్రంనుండి ఒక నాయకుడు రావచ్చు అన్నాడు. ఎందుకంటే బ్రహ్మానందరెడ్డి రఘురామయ్యల కృషిఫలితంగా టి.పి.ఎస్, వెంగళరావు తర్వాత, వేర్పాటు వాదులు, సమైక్యవాదులమధ్య ఒకసుహృద్భావ వాతావరణం ఏర్పడింది. ఒకరితో ఒకరు మాట్లాడుకుంటున్నారు. అందరం కలిసేవుంటాం అనేభావన బలపడుతోంది. ఈ సందర్భంలోనే ఉభయ ప్రాంతాల వేర్పాటువాదుల నాయకులతో కేంద్రం మరొకసారి చర్చించాలనుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయ వ్యవహారాల సంఘం ఎప్పటికప్పుడు పరిస్థితులను సింహావలోకనం చేసుకుంటూనేవుంది. ఈలోగా పార్లమెంటు ఉభయశాసనసభల సమావేశాలు కూడా ప్రారంభమైనాయి; అందుచేత ఈలోగా పరిష్కారమార్గంపై లాంఛనప్రాయమైన చర్చలుకూడా ఆంధ్రసమస్యలతో కేంద్రనాయకులు జరుపుతు న్నారు.

కాంగ్రెసులో క్రమశిక్షణా రాహిత్యంపై ఇటీవల కేంద్రనాయకులు తీవ్ర దోరణి మధ్యప్రదేశ్‌లో వచ్చిపోతుందనుకు సేథీ ప్రభుత్వమును వదిలవలసింది. అనుకున్నట్లు అసెంబ్లీ సమావేశాలు జరిగిపోతున్నాయికూడా! ఏ రోగికామందు; అందరి రోగులకు, అన్ని రోగాలకు ఒకటే మందు కాదన్నది కేంద్ర చికిత్సా విధానంగా కనుపడుతోంది. గుజరాత్‌లో రెండువర్గాల మధ్య స్వేచ్ఛగా పోటీ పడనిచ్చేక అక్కడ బ్రహ్మానందరెడ్డియులకు చాలా హుషారు వచ్చింది. ఆ ప్రదేశ్‌లోకూడా పార్టీకి స్వేచ్ఛనివ్వమని అడగడం సహ్యమేననుకున్నారు. కాని మధ్య ప్రదేశ్‌లో అవలంబించిన చికిత్స వార్ల కాళ్ళు చల్లబరిచింది.

కామెంకా ఆర్డరుచూపినా ప్రయోజనం కనపడకపోయేసరికి ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటు నాయకులకు మార్గాంతరంలేక ఢిల్లీ కన్వెన్షన్లు పెట్టుకుంటున్నారు. ఏ పరిష్కారమయినా ప్రజలకు చెప్పి ఆమోదింపచేయడానికి కేంద్ర నాయకులు కాలాన్ని వృథాచేస్తున్నారని, సమస్యను ఏదో పేరుతో సజీవంగా వుంచక తప్పదంలేదని వారివాదన. విశాఖజిల్లా కన్వెన్షను రిపోర్టులుచూస్తే రాష్ట్ర విభజనపట్ల పట్టుదలవున్నట్లే వచ్చినా, నిజానికి ఆ తీవ్రత కనపడదు. పైగా యీ మీటింగులు వేర్పాటు కాంగ్రెసు వర్కర్లకే పరిమితమయినాయి కాకినాడ మీటింగు సరేసరి. కృష్ణా, గుంటూరు జిల్లాలకు వద్దన వచ్చే నక్రతా ప్రభుత్వము ఏర్పాటయే అవకాశాలు కనపడుతున్నాయి. తర్వాత కన్వెన్షను నెల్లూరు జిల్లాలోనట ఊరకనేవుంటే వేర్పాటువాదుల తమ శక్తిసామర్థ్యాలు కేంద్రనాయకులు శంకిస్తారేమోనని భయం ఈ నాయకులకు! ఏది ఏమయినా, త్వరలో మళ్లీ డాక్టరు చెన్నారెడ్డికి పిలుపు రావచ్చు. ఆపైని కాంగ్రెసు అధినేతగా డాక్టరు శర్మ హైదరాబాదు రావచ్చు - రష్యాలోనవా విదేశాలు చాలాతిరిగి వచ్చేడు కనుక సమస్యల పరిష్కారానికి కొత్తమార్గాలు వెంతరించుకొని రావచ్చు. లేకపోతే మూల విరాట్టు ప్రధాని ఇందిరా గాంధీ దిగి రావచ్చు. పరిష్కారం కుదిరేకనే ఆమె ఆంధ్ర ప్రదేశ్ రావడం అనేది సంభవం.

మా హైదరాబాదు విలేఖరి

అయితే వేర్పాటువాదులలోవచ్చిన కొత్త మార్పేమిటంటే ప్రత్యేకవాదులకు అంగీకారయోగ్యమయిన పరిష్కార మార్గం కావాలంటున్నారు. జనవాక్య సేకరణ ప్రత్యామ్నాయంగా ఇదివరకు అనలేదు. డాక్టరు చెన్నారెడ్డికూడా దానిని అంగీకరించి తన వ్యక్తిత్వంకోసం వచ్చే జనరల్ ఎన్నికల ఫలితాలను నమ్మకంపై జనవాక్యంగా

—కారవ 5వ పేజీలో

డ్రైక్లీన్

వాషింగ్‌పౌడరు మీబట్టలు ఎంతమురికిగాయున్ననూ శుభ్రపరచును.
డ్రైక్లీన్ ప్రతిచోటా విక్రయించబడుచున్నది. దీని వాడకము మీకెంతో ఆనందముకలిగించును.

— ఆంధ్రప్రదేశ్ అధికార ఏజంట్లు —
స్నేహలతా ఎంటర్ ప్రైయిజెస్,
అత్తిలోట అగ్రహారం - నెల్లూరు.

—: తయారుచేయువారు :—
మెజర్సు అపోలో కెమికల్ ఇండస్ట్రీస్,
మద్రాసు-12.

గమనిక :- ఆంధ్రప్రాంతములో అన్ని పట్టణములలో స్టాకిస్టులు కావలయును. నెల్లూరు మండలములో ఇంటింటా మా డ్రైక్లీన ప్రత్యేకత గురించి ప్రచారముచేయుటకు అనుభవము గలిగిన యిద్దరు యువతులు నెలసరి వేతనంపై కావలయును. దరఖాస్తులు 15-8-73 లోగా అపోలో కెమికల్ ఇండస్ట్రీస్ - స్టరహామ్సు రోడ్డు - మద్రాసు-12 పంపుకొనవచ్చు

పెండ్లిండ్లకు స్పెషల్ పట్టుచీరెలు

కంచి- ఆరణి- బెంగుళూరు- బెనారస్, నైలెక్స్, జపాన్ బ్యూటీ, ఏక్ నజర్, హిట్-హిట్, ఈసో బిల్లా, వోషన్ శారీస్.

పెండ్లిండ్లకు కావలసిన అన్నిరకములు మావద్ద వున్నవి.

నవీన వస్త్రాలయ

ట్రంకురోడ్డు :: నెల్లూరు.
టెలిఫోన్ : 838

మేనేజింగ్ పార్టనర్
వాకాటి కన్నయ్య.

జమీన్ రైతు

శ్రీ ప్రమాదీచ ఆషాఢ బహుళ ద్వాదశి శుక్రవారం 27-7-73

ప్రజాప్రభుత్వం రావాలి!

అరుమాసాలు అయిపోయింది - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపతిపాలన క్రిందికి వచ్చి. ఇప్పటికీ అది అంతమయ్యేట్లు కనపడటం లేదు. పాటికేళ్ళపాటు ప్రజాపరిపాలనకు అలవాటు పడిపోయిన తర్వాత, దీర్ఘకాలపు అధికారపాలన ముఖం మొత్తినట్టే వుంటుంది. అంధ ప్రజల్లో ఇప్పుడటువంటి అభిప్రాయమే ద్యోతకమవుతున్నది.

అధికారపాలనవచ్చి ఆరు నెలలు దాటింది కాని, అంధ్ర సమస్య మాత్రం అట్లానే వుంది. అది పరిష్కారమవుతుందా, ఎప్పుడు, ఎట్లా అనేది తెలియడంలేదు. పరిష్కారమయ్యేదాకా ప్రజాప్రభుత్వం ఏర్పాటే వీలులేదంటే, ఇక ఎన్నటికీ వీలులేదని కోవలసి వుంటుంది.

కేంద్ర హోంమంత్రి శ్రీ దీక్షిత్ ఆశ కల్పించారు: ఏదో మెన్నరింటు చేసేయబోతున్నట్లు చెప్పారు. కాని అదీ ఏమీ కనపడలేదు. అందరిని మెప్పించి, అందరికీ న్యాయకంమైన, ఏ ప్రాంతానికి నష్టదాయకంకాని పరిష్కారాన్ని సాధించటం సాధ్యమా అనేఅనుమాన కలుగుతున్నది. దీక్షిత్ పంటివారి మాటనేకాదు, ప్రధాని ఇందిరాగాంధీ ఆశీస్సులైనా అమోఘంచేస్థితిలో ఆంధ్ర - తెలంగాణా కాంగ్రెస్ నాయకులు వున్నారా అనిపిస్తుంది. అందరికి అంగీకారయోగ్యమైన పరిష్కారాన్ని సాధించాలన్న ఆంధ్ర దేశ నాయకులు ఒక్కరైనా చిత్తశుద్ధితో వాంఛిస్తున్నారా అనిపిస్తుంది. ఎవరి వాదం వారు వున్నారు; ఎవరి నాదాన్ని వారు చేస్తున్నారు; మనసువిప్పి ఎవ్వరూ మాట్లాడటంలేదు. రాష్ట్ర సమస్యను సామరస్య దృష్టినుండి ఒక్కరూ పరిశీలించటంలేదు; రాజకీయ కోణం నుండి, అందులోను స్వీయరాజకీయ కోణంనుండి మాత్రమే చూస్తున్నారు సమైక్యతావాదులలో ఐక్యతలేదు; అనైక్యతావాదులు అట్లానేవున్నారు ఎవరి నిజమైన కోరిక ఏమిటి అనేది ప్రజలకు అర్థం కావడంలేదు. ఈ పరిస్థితి ఇంకెంతకాలం కొనసాగాలి? అధికారపాలనక్రింద రాష్ట్రం ఇంకెంత కాలం వుండాలి?- ఈ ప్రశ్నలకు సమాధానం దొరికేట్టులేదు.

రాష్ట్రంలో పూర్తిగా ప్రశాంత పరిస్థితులు ఏర్పడినాయి. సామాన్య ప్రజలకు సమైక్య రాష్ట్రమూ, విభక్త రాష్ట్రమూ అనేది పట్టడంలేదు; అందుబాటుకాని ధరలతో చాలిచాలని ఆదాయాలతో జీవితాలను గడపటం ఎట్లా అనేదే వారిని ఆందోళన పరుస్తున్నది. ఎన్నో సమస్యలున్నాయి; ఎన్నో కష్టాలున్నాయి; ఎన్నో ఇబ్బందులున్నాయి. శ్రీ శరీన్ తరిపాలన సమర్థవంతంగా వుండవచ్చు: కాని ప్రజలకు అది తృప్తినివ్వదు. చనువుగా చెప్పుకోడానికి, ఒత్తిడి తెచ్చి చేయించుకోడానికి ప్రజాప్రతినిధులు కావాలి; వారి పరిపాలన కావాలి. ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులు అవగాహన చేసుకోగలిగినట్లుగా, అధికార్లు చేసుకోలేరు. వారికి ఆ అవకాశంలేదు. ప్రజాపరిపాలనలో లోపాలుంటాయి, చెడ్డలుంటాయి; అందులో సందేహమేలేదు. కాని ప్రజాపాలన ప్రజాపాలనే. ప్రజాస్వామ్యం మన జీవన విధానం అనుకున్నపుడు, ప్రజాపాలనకూడా అంతే కావాలి. ఆదర్శం ఒక విధంగా, ఆచరణ మరొక రకంగా వుండకూడదు.

రాష్ట్ర సమస్యా పరిష్కారాన్ని భయసందేహాలతో వాయిదా వేసుకుంటూ పోవడం ఏ విధంగానూ లాభదాయకం కాదు కాలవిలంబన పరిష్కారానికి అనుకూలమనుకోవడమూ యుక్తమైన ఆలోచనా కాబోదు. వాస్తవ పరిస్థితులను ఎదుర్కోవటానికి జంకకూడదు, వెనుకంజ వేయకూడదు. ప్రజాప్రభుత్వం లేకుండా సమస్య పరిష్కారంకానప్పుడు, ప్రజాప్రభుత్వాన్ని పునరుద్ధరించటం ద్వారా అది సాధ్యమేమో ప్రయత్నించాలి అధిక సంఖ్యాకులైన ప్రజాప్రతినిధులు సమైక్యతే శ్రేయస్కరమని నిర్ణయించగలిగితే సంతోషమే; విభజనే హితకరమని తీర్మానిస్తే విచారించవలసిన అవసరంలేదు. నాయకుని ఎన్నిక కాని, పరిష్కార నిర్ణయంకాని స్వేచ్ఛగా జరగాలి; అదే ఇదిమాట రావాలి. ఇప్పట్లో ఇంతకంటే ఉత్తమ మార్గం కనపడటంలేదు.

జనవాణి

నిరుత్సాహకరం!

వ్యవసాయావసరాలకు వినియోగించే విద్యుచ్ఛక్తిపై యూనిట్ రేటు 12 పైసల నుండి 6 పైసలకు తగ్గించడం రైతుకు నిరుత్సాహకరంగా వుంది ఇప్పటివరకు రేట్లు పెంచకుండా సర్‌చార్జి అని నూటికి 10 రూ. వేస్తుండి వారు. అవసరానికి, అదనులో కరెంటు వుండకపోవటం అలవాటైపోయింది కరెంటును నమ్ముకొన్న రైతులు పైరు ఎండబెట్టుకొని నిస్సహాయుంగా వుండిపోయిన సంవత్సరాలెన్నో వున్నాయి అవసరమైన సమయాల్లో, అవసరమైనంత కరెంటు ఇవ్వకుండా రైతును నానాయిక్కట్ల పాల్జేసి, మినిమం గ్యారంటీ హెచ్.పి. 18 రు 50 నుంచి రు 60 ల వరకు పెంచడం వల్ల రైతుల నిరుత్సాహం, నిర్వేదం కలగక ఏమౌతుంది?

వెట్టిసేద్యంచేసే రైతులకు - ముఖ్యంగా నిమ్మతోటలసాగుకు - కరెంటు ఖర్చు మినిమం చార్జికాకూడాదు. ఈ పరిస్థితుల దృష్ట్యా కరెంటు రేటు పెంపకం సమర్థనీయం కాదు. విద్యుచ్ఛక్తి బోర్డు రేట్లు పెంచనిదే గడుపలేనంతటి దివాలాస్థితిలోవుంటే, అది కేంద్ర ప్రభుత్వ సహాయమైనా పొందివుండవలసింది. అంతే కాని, బోర్డు ఆర్థిక స్థితిని మెరుగుపరచ డానికి అసలే [illegible] రైతులను మరింత కష్టపెట్టటం న్యాయంకాదు.

మొలగనూరు -టి. వెంకటకృష్ణారెడ్డి బి. ఏ.

▲

శివారెడ్డి గోంగూర

శివారెడ్డిగారి గోంగూర పద్యాలు (20 తేదీ జమీన్‌రైతు) చదివి కడుపుబ్బ నవ్వుకున్నాం. 'వెల్లాగలోడ్డి' అంటూనే ప్రతివిషయాన్ని పద్యరూపంలో సునిశితంగా, హాస్యపూరితంగా వివరిస్తున్న శివారెడ్డిగారికి అభినందనలు. వీరైతే ఒకసారి ఫోటోతో సహా పరిచయం చేయండి.

నెల్లూరు -సయ్యద్ కరీముల్లా

[శివారెడ్డి చదువతగినవాడు వినతగినవాడేగాని, చూడతగినవాడుకాడు! మీరు అంతగా ఆయన అవతారాన్ని చూడాలని వుంటే చెప్పండి, ఫోటో ప్రకటిస్తాం. -సం.]

▲

అమ్యూజ్ మెంటులో ఉద్యోగాలు

మూడు నెలలుగా నెల్లూరు ప్రజలను దోచుకుంటూ, లక్షలకు లక్షలు ఆర్జిస్తున్న జూబ్లీ ఎగ్జిబిషన్ అమ్యూజ్‌మెంట్లలో పని చేసేవారందరూ గుంటూరువారే కావడం గమనించతగిన సంగతి. గుంటూరువారు 40 మంది వుంటే, నెల్లూరువారు పదిమంది కూడాలేరు. ఎట్లాగూ మన ధనాన్ని కొల్లగొట్టుకొన్నేదికదా. ఈ అమ్యూజ్‌మెంటు; కనీసం కొంతమంది నెల్లూరు నిరుద్యోగులకు జీవనోపాధియైనా కల్పించకూడదా? మనదబ్బు లక్షలకు లక్షలు పోతుంటే అన్న విచారంలో, పోనీ మనవాళ్ళకొందరైనా ఉద్యోగాలు సంపాదించుకోగలిగారనే సంతోషమైనా మిగిలివుండేదికదా? ఆ అమ్యూజ్‌మెంటువారు ఆ చిన్నవరమైనా ప్రసాదించలేరా మా నెల్లూరికి?

నెల్లూరు —ఎస్. పి. ఆర్.

[మీ కోర్కె విద్యాసంతలకే కాని వినోదాలకు కాదు! అక్కడ ఉద్యోగంచేసేందుకు వస్తువులు దొరకడం గావంచడూ? -సం]

అస్థానకవి శ్రీ విశ్వనాథ

ఆస్థానకవిగా శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారే కొనసాగుతారని, వారికి చెందవలసిన గౌరవభృతి వగైరాలు చెల్లింపబడగలవని సలహాదారు శ్రీ శరీన్ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారికి వ్రాశారు. గోపాలరెడ్డిగారు ఈ విషయమై గవర్నరుతోనూ, శరీన్‌తోనూ హైదరాబాదులో సంప్రతించి వుండినారు.

అధ్యాపకుల సమ్మె: వివిధాభిప్రాయాలు

కాలేజి లెక్చరర్ల సమ్మె విద్యార్థులకి గాలివానైంది; అనూహిత పరిణామాలకు, అవాంఛనీయ సంఘటనలకు దారితీసింది. అసలే అంతంతమాత్రంగా, అస్తవ్యస్తంగా వున్న ఈ సంవత్సరపు కాలేజిచదువులకు ఇది దావుదెబ్బ అయ్యింది! లెక్చరర్లు, విద్యార్థులు కాలేజి గేట్లముందు నిరాహారదీక్షలు, పికెటింగులు జరుపుతుంటే- లోపల పరీక్షలనే ప్రహసనాలు విశ్వవిద్యాలయాధికారుల సంతృప్తికోసం, ప్రభుత్వాధికారుల మెహర్బానీకోసం నామమాత్రంగా సాగిపోతున్నాయి!

అగస్టు 2 తేదీ మళ్ళీ పరీక్షలంటాయి; ఇప్పుడు పరీక్షలకు కూర్చోనివాళ్ళంతా అప్పుడు కూర్చోవచ్చు- అని ఒక మాట రేడియోలోనూ, దినపత్రికల్లోనూ విన వచ్చింది. కానీ యిప్పటిది లాయం కాదంటున్నారు. అగస్టులో పరీక్షలు పెట్టాంకానీ అది ఎప్పుడైందీ చెప్పలేమంటున్నది యూనివర్సిటీ సిండికేటు! లెక్చరర్ల కోర్కెలలో 'అగస్టులో పరీక్షలు పెట్టాలి' అనేదికూడా కొత్తగా ఒక కోర్కెగా చేరిపోయినా ఆశ్చర్యంలేదు!

కాలేజి లెక్చరర్లలో ఎప్పుడూలేని ఎక్కడాచూడని సంఘీభావం ఈ సమ్మెలో ద్యోతకమౌతూంది. వ్యక్తిగతంగా కొందరికి విభిన్నాభిప్రాయాలుంటే వుండవచ్చు కానీ, సమష్టి కారణంకోసం అందరూ ఒక్కత్రాటిమీదనే నిలబడ్డారు; ఒకగొంతుకతోనే నినదిస్తున్నారు. బుద్ధిజీవుల్లో ఇంతటి ఐక్యతభావం ఏర్పడ్డం అరుదైన విశేషమే!

విద్యార్థులు లెక్చరర్ల సమ్మెకు ప్రాణం పోశారు; కొంతంత అండగా నిల్చారు. మా అధ్యాపకులుగాక, ఎక్కడో ఆఫీసు పైళ్ళలో మునిగితేలే ఉద్యోగులు వచ్చి పరీక్షలు నిర్వహిస్తామంటే మేమందుకు అంగీకరించం; మా లెక్చరర్ల సమస్యలు పరిష్కరింపబడందే మేము పరీక్షలు వ్రాయం- అని భీష్మించుకున్నారు. విద్యార్థుల్లో ఇంతటి గురుభక్తి పదర్శిండంకూడా ఆశ్చర్యకరంగానేవుంది! పైగా అగస్టు 2 తేదీ ఆశ ఒక వరప్రసాదంలాగా అయింది!

మొత్తానికి ఈ పరిస్థితిపట్ల విద్యార్థి, అధ్యాపక వర్గాల్లో దావాపు 'ఒకేమాట-ఒకేబాణం' అన్న ధోరణి కనబడుతున్నా, తల్లిదండ్రుల్లో, యితర ఇతరవర్గాల్లో రకరకాల అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. తమ విద్యార్థుల భవిష్యత్తును రాజకీయ నాయకులు బలితీసుకున్నారు సరే. కడకు చదువుచెప్పే అధ్యాపకులూకూడా హరింపచేస్తున్నారే అని కొందరు బాధపడుతుంటే; కొందరు-న్యాయమైన హక్కులకోసం లెక్చరర్లు పోరాడుతున్నారు గనక, వారి కోర్కెలను ప్రభుత్వం వెంటనే తీర్చకపోవడం వల్ల ఈ సంవత్సరం చదువులు భ్రష్టుపట్టడానికి ప్రభుత్వమే బాధ్యతవహించాలని ఆరోపిస్తున్నారు. మరికొందరు - కోర్కెలు న్యాయమైనవేకావచ్చు; కానీ అందుకిదా సమయం? అసలే సుదీర్ఘమైన సమ్మెవల్ల వృథాకాలం చెదలుపట్టిపోగా ఇప్పుడు గోరుచుట్టుమీద రోకటిపోటులాగా ఈ సమ్మె లేవనెత్తి సర్వం సర్వనాశనం చేసేస్తున్నారే-అని వాపోతున్నారు!

ఇలా పలురకాల అభిప్రాయాలకు ఆవకాశమిస్తున్న ఈ సమ్మెను గురించి కొందరు పాఠకులు వ్రాసిన లేఖలు చదవండి

ముందుగా వి. ఆర్. కాలేజి అధ్యాపక సంఘ కార్యదర్శి శ్రీ సి. సంజీవరావు గారి లేఖ-

"అనుబంధ కళాశాలల అధ్యాపకుల ఆందోళనను సమగ్రత్వముతో విశ్లేషణము చేసి, అధ్యాపకుల న్యాయమైన కోరికలను సహృదయముతో అదినుండి సమర్థిస్తూ వచ్చినందుకు 'జమీన్‌రైతు' కు అధ్యాపకుల పక్షాన ధన్యవాదాల నర్పిస్తున్నాము.

కాని 20-7-73 తేదీ పత్రికలో ఈ

—8 వ పేజీ చూడండి

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్
స్టోన్‌హౌస్‌పేట — నెల్లూరు-2.

యినుపసామానుల అమ్మకము

పాత యినుపసామానులు అనగా జి. సి. షీట్లు, బిస్కెంబిల్లుసామానులు, కర్పూరము బిళ్ళలు తయారుచేయు మెషిన్, నీళ్ళపంపులు యినుపపెట్టె, నెల్లూరు నవాబుపేటలోనున్న సొసైటి రైసుమిల్లు ఆవరణలో "ఎచ్చట యున్నది అచ్చటనే యున్న స్థితిలో" అమ్మకమునకు గలవు. సీలువేసిన టెండరులు సొసైటి ప్రెసిడెంటు గారికి తేది 18-8-73 ది ఉదయం 11 గం.లోగా చేరునట్లు పంపగోరడమైనది.

అమ్మకపు నిబంధనలు, సామానుల పూర్తి వివరములు గల టెండరు ఫారము ఒక్కటికి రూ 10/- (రూపాయలు పది) నగదుమూలముగాగాని, మనియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును.

సొసైటి ప్రెసిడెంటునకు కారణము తెలియచేయకయే ఏది అయినను లేక అన్నియు అమ్మకమునుండి తొలగించుటకు పూర్తి అధికారము గలదు.

ఆనం భక్తవత్సలరెడ్డి,
ప్రెసిడెంటు.

PUNJAB NATIONAL BANK
KAPU STREET — NELLORE.

AUCTION SALE OF TRACTOR
A. P. N. 5628

ESCORT - 37 Tractor A. P. N 5628 of 34.5 H.P. is Hypothecated to the Punjab National Bank, Nellore. The tractor will be sold in Public Auction on 14-8-73 at 2 p. m. at the bank's premises in Kapu St., Nellore, by the Manager Punjab National Bank, Nellore.

The Tractor can be inspected by previous appointment with the manager Punjab National Bank before 14-8-73. The Tractor is sold "as is, where is" condition. The intending bidder should deposit Rs. 500 before the auction and it will be returned to unsuccessful [bidders immediately as the auction is knocked down. The successful bidder will have to pay 1/4th bid amount immediately and the full balance within 7 days of auction. The Bank has the right to reject any offer without assaigning any reason whatsoever.

Further particulars can be had from the undersigned.

MANAGER,
Punjab National Bank, Nellore.

ఆహారం మన గొడవ— మరి ఆఫ్గనిస్తాన్ గొడవ?

మనకు అన్నాహారాలకు ఎన్నితిప్పలు వచ్చినవో, గమనిస్తున్నారుగా! మనకు సరసంగా ఇంతలో దేశసంగతి దేశీ తెలుగు, వాటిలోకి పూర్తిగా రాజకీయాలు ప్రవేశించినవి. ఇందులో మొదటిముద్దాయి దేశాన్ని పరిపాలించే పక్షం. ప్రజలకు సోషలిజంతో, గరీబీహటావో వగైరా నినాదాలతో ఆకర్షణకలిగించి, వోట్లనుగైకొని, సంపన్నుల సామ్యతో ఎన్నికలుగెల్చి, వాగ్దాన సోపానమై మనగరి నిర్ణతి అయ్యేట్లు చేసి, అపార్టీ అపహాస్యం పాలైనది. ఆ పక్షంలో ఆగేరు లేవరు, సంకుచితులెవరు, ఎవరు ఎవరికి అడ్డంవస్తున్నారు. అనే గొడవలు పట్టించుకునే ఓపిక ప్రజలకు లేదు.

కడకు ఆ పక్షంతో పొత్తుల్గినవారు కూడా, పొత్తుపొత్తుగా వుంటూనే, ప్రజల వచ్చన మండిపోయేవరకు విరుద్ధంగా ప్రదర్శనాలు చేయిస్తూ, ప్రభుత్వంలో మార్పు కూడా కావలెనని అంటున్నారు. ప్రభుత్వం మరింత రాడికల్ కావలెనని కోరతున్నారు. అనగా తమరిని; మరి కొన్ని వామపక్షాలవారిని మంత్రిమండలిలోకి తీసుకోవలెనని తాత్పర్యం. ఆ పంజరిగితే మంటలు చల్లారునా? ముందుగా ఎవరు చెప్పగలరు? అది రానీయండి, మొదట— అని వారి అభిమానుల సమాధానం.

మరికొందరు, ఆచార్య కృపలానీవంటివారు, అన్నిపార్టీలు అనగా ప్రతిపక్షాలు— రెండు కమ్యూనిస్టు పార్టీలు మినహా- కలసి కాంగ్రెస్ దుష్పరిపాలనను అంతంచేసి, ఇప్పటి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా వరొక దానికై అన్వేషణ చేయవలెనని అంటున్నారు.

ఆర్థికంగా మన తిండి తిప్పలకు సంబంధంగలవారినందర్నీ రప్పించి, చర్చించి, వస్తాగం [illegible] లెనని భారతీయ జనసంఘ్ బిగ్గరగా కేకవేసింది.

కృపలానీ సమావేశంలో సోషలిస్టు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా వారు మార్క్సిస్టుపార్టీ ప్రతినిధులతో సంప్రదించారు. ఒక పోరాటం కావలెనని వారి సంకల్పం. ఆరు పాయింట్ల పథకం ఆ పోరాటానికి వేరు అందులోని ఆరవ అంశం లోహియా సంస్మరణగా కావించబడి. ఇవ్వాళ్టికది ప్రజాభిప్రాయానికి ప్రాతిపదికమైనది. "రైతుకు పంటకు సరసమైన ధర లక్ష్యం కావలెను. రెండుపంటల మధ్యకాలంలో ధర 20వ శాతమును మించరాదు. ప్రజలు నిత్యం వాడుకునే వస్తువుల ఉత్పత్తి వ్యయానికి రవాణా వ్యయానికి ఒకటిన్నరింతలకు మించని ధరలో అందుబాటు కావలెను. ఇందులోనే గమనించదగినది ఏమిటంటే— వ్యవసాయిక, పారిశ్రామిక వస్తువుల ధరలలో సమానత్వం రావలెను."

పైన చెప్పిన ఆరవపాయింట్ అమలు జరిగితే, వ్యాపారస్థులు, వస్తువిని యోగదారులు పోగుచేసే ప్రాతిపదికం పునికతో పని చేసి దళారీ దగాలను అంతం చేస్తారు. ఈ కృషిలో వారికి ప్రభుత్వం గట్టిగా సాయపడవలెను. అనగా, గట్టిగా సాయపడే ప్రభుత్వం రావడానికైనా పోరాటం సాగుతుంది.

మన రాష్ట్రానా దట్టంగా అలముకున్న చీకటిలో ఇది వెలుగు.

. . .

ఆహారం మన గొడవ. కాని, మన

—తరువాత 7 వ పేజీలో

** చుండి జగన్నాథం **

ఉన్నాలారాయు—

మాజీమంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణరావు ఆదర్శము, ఆవేదన

మాజీమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణరావు తనకున్న 7 ఎకరాల 17 సెంట్ల భూమిలో, హరిజనులు గిరిజనులు వగైరా పది కుటుంబాలవారికి 5 ఎకరాల భూమి పంపకం చేశారని పత్రికలలో చదివినప్పుడు, ఈ కాలంలో, అందునా కాంగ్రెస్ వాదులలో ఇటువంటి దాతస్థులు కూడా వున్నారా అనిపించింది. కృష్ణరావు పాలమేగాదు, వారికి ఇండ్లస్థలంకూడా ఇచ్చారట; ఇండ్లు కట్టుకోడానికి ధన సహాయంకూడా సేకరించి ఇవ్వగలనన్నారట. సత్తాకంగా ఏమైనా జరిగిందేమో తెలియదుగాని, ఒక రాజకీయవాది, అందులో ఒకటిన్న రైతు తనకున్నదాంలో రెండువంతులు దానంచేసిన వుదంతం విన లేదు. అపూర్వమైన విషయమిది.

మండలి కృష్ణరావుగారిని గూర్చి, విన డమేగాని, ఆయనతో నాకు పరిచయం లేదు. ఆయనతోనేకాదు, ఏ మంత్రివద్దకూ పోయే అలవాటులేదు నాకు; అధికార దర్శనం అంతకుముందే లేదు. విప్లవ దూర వ్యక్తులను, విషయాలను దూరంనుంచి పరిశీలించడమే అలవాటు. ఇది అప్రయోజకత్వ లక్షణం కావచ్చు. అయినా నా స్వభావం అది. కృష్ణరావుగారు నిరాడంబరుడని, చిత్తశుద్ధి గలవాడని, నికాయితీపరుడని, నీతివంతుడని విన్నాను. ఒకసారి మంత్రిగా నెల్లూరులో చూచాను— దూరంనుండేసుమండీ! ఆయనను గూర్చి విన్నది అతిశయోక్తి కాదేమోననే అభిప్రాయం కలిగింది నాకు. తాను మంత్రిననే ధ్యాసమే ఆయనలో వున్నట్లు కనిపించలేదు.

కృష్ణరావు మంత్రి అయినప్పుడే తన ఆస్తిపాస్తుల వివరాలు ముఖ్యమంత్రికి, ప్రధానికి పంపుకున్నాడట. మొన్న విజయవాడసభలోనూ వివరించాడు. ఆయనకు తండ్రివల్ల 23 ఎకరాల పొలం వచ్చింది; అనాదిగా చేస్తుండిన 4 ఎకరాలు 67 సెంట్లకు రాజీకు దారితుముగా వచ్చింది. పార్లమెంటు సభ్యుడయ్యాక ఆ అంచెవృత్తి, స్వంతపూరు తావరేవు వర్థిని ఇల్లు అమ్మకంవల్ల వచ్చిన ధనం, బంధుమిత్రుల సాయంతో అవనిగడ్డలో ఒక ఇల్లు కట్టుకున్నారట. 11-7-73 నాటికి నాలుగు బ్యాంకుల్లో కలిసి మొత్తం రూ 1951 లు; చేతిలో రూ 253 లు— ఆయనకున్న డబ్బు ఇది! తనకు ఇంకేమి



శ్రీ కృష్ణరావు

మించి ఆస్తిపాస్తులుకాని, డబ్బు దస్కాలు కాని వుంటే, ఎవరైనా బైటపెట్టవచ్చును అని ఆయన సవాల్ చేశాడు. ఆయన భూదానం ఒక ప్రహసనం అనికాని, ఆస్తిపాస్తులను గూర్చి ఆయన ప్రకటన మోసమని కాని ఎవరూ ప్రకటనలు చేయలేదు. ఆయనకు కృష్ణజిల్లాలో వ్యతిరేకతవుంది; కాంగ్రెస్‌లోనే ప్రత్యర్థివర్గం బలంగావుంది. అయినా ఆయన ప్రకటనలను హేళన చేస్తు ప్రకటనలు రాకపోవడం గమనార్హమైన విషయమే అవుతుంది.

పేదరికాన్నిగూర్చి, పేదల కష్టాలను గూర్చి అందరు కాంగ్రెస్‌వాదుల వూహించుకొని, మొసలికన్నీరు కారుస్తూ, వున్నా

—తరువాత 8 పేజీలో

అధిక దిగుబడి రకాలకేకాదు— అన్ని వరిరకాలకూ ఎరువులివ్వాలి!

వరికాని, మరేదైనాకాని అధిక దిగుబడి రకాలకు మాత్రమే రసాయనిక ఎరువు లివ్వగలమని, మిగతావాటికి ఇవ్వబడవనే వ్యవసాయశాఖ నిర్ణయం అవాస్తవిక దృష్టితో కూడినది, అనుభవశూన్యమైనది, వివేకరహితమైనదని చెప్పక తప్పదు. అధిక దిగుబడి రకాలను ప్రోత్సహించి, అధికోత్పత్తిని సాధించాలనేది వ్యవసాయశాఖ వుద్దేశ్యం కావచ్చు. అది అభినందనీయమైనదే. కాని ఆ వుద్దేశ్యం అసలు వుత్పత్తిని క్షీణింపజేసేదిగా వుండకూడదు. హైకట్లర్స్‌కు తప్ప ఎరువులు ఇవ్వము అనే వ్యవసాయశాఖ విధానం వుత్పత్తిని దెబ్బతీయుటకే దారితీస్తుందని చెప్పక తప్పదు.

అధికదిగుబడి రకాలకు సంబంధించి అధికసంఖ్యాకులైన రైతుల అనుభవం ఆశాభంగంతో కూడినది. ఇందులో ప్రధానికి, ప్రత్యక్ష అనుభవానికి మధ్య పెద్ద అగాధం వుంది. పెట్టుబడి, శ్రమ, 'రిస్క్' దృష్ట్యా అధికదిగుబడి రకాలను ఏ రైతూ ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేయ లేడు ఉత్సాహంకల్లనో, ప్రయోగాత్మకంగానో కొద్ది విస్తీర్ణంలో సాగుచేయడం జరుగుతున్నది. అందులోకూడా రైతు అన్ని విధాల కష్టనష్టాలకు గురికాక తప్పడం లేదు. విపరీతంగా రసాయనిక ఎరువులు గ్రుమ్మరించాలి; పంసార్లు మందులు కొట్టాలి; కంటికిరెప్పవలె అనుక్షణం కనిపెట్టివుండాలి; అకాలక్షణంలో అందిన వంటరాక, క్రుంగిపోవాలి! పోనీ, ఎంత పండినా, వెంటనే అమ్ముకోడానికి వీలున్నదా అంటే అదీలేదు; వింతకో వాకంతకు తెగనమ్ముకోడానికి సిద్ధపడాలి! ఇన్ని అననుకూలాలతో, వ్యర్థ ప్రయాసలతో, ఆశాభంగాలతో కూడినది కాబట్టే అధిక దిగుబడిరకాల సాగుకు రైతు వుత్సాహించడంలేదు; సాహసించడంలేదు. అందువల్ల జిల్లాలో అధికదిగుబడి వరిరకాల సాగు మునుపటికంటే ఎంతో తగ్గిపోయింది. 50 వేల హెక్టార్లలో ఈ రకాలను సాగు చేయించాలనేది జిల్లా వ్యవసాయశాఖ లక్ష్యమట. కాని ఇరవైవేల ఎకరాలలోనైనా సాగవుతుందా అనేది మా సందేహం. ఈ కొద్ది విస్తీర్ణం కోసం, రసాయనిక ఎరువులంతా కేటాయించి, అత్యధికంగా సాగయ్యే ఇతర రకాలకు మంగించడం న్యాయమా? అది విజ్ఞతగా వుంటుందా?

ఎడకారు (వేసవి పైరు) కు దొంగ సంబరు (కో 29) మించింది లేదనేది రైతుల అనుభవం. ఇంతకు మించిన అధిక దిగుబడిరకం లేదనే కూడా వారి నమ్మకం. ఎకరాకు కనీసం రెండుపుట్లు (1700 కిలోలు) పండుతుంది; 105 రోజులకే కోతకు వస్తుంది; రసాయనిక ఎరువులు అంత ఎక్కువ అవసరంలేదు; వేడి వేడి బియ్యానికిగా మంచి ధరకు అమ్ముడుపోతుంది. ఇంతకంటే ఏమి కావాలి? అదువల్లే ఎండాకాలం పైరుగా నెల్లూరుజిల్లాలో దొంగసంబరును తప్ప రైతు మరొక రకాన్ని ఎన్నిక చేయడంలేదు. అధికోత్పత్తికి అనుకూలానికి తగిన రకం దొంగ సంబరు ఈ వాస్తవాన్ని వ్యవసాయశాఖ గుర్తించకపోవడం విచారకరం.

ఖరీఫ్ పైరుగా నెల్లూరుజిల్లా వాతావరణానికితగింది మొలగొలుకు. క్వాలిటీ అని కాకుండా, అనుకూలాన్నిబట్టే రైతు దీన్ని సాగుచేస్తున్నాడు. ఆరునెలల కాలానికి ఆదిచ్చే ఫలితం సంతృప్తికరంకాదు; ఆ విషయం రైతుకు తెలుసు; కాని అందుకు అది తప్ప ఇంకేరకమూ అ.త

—తరువాత 7 వ పేజీలో

ASSOCIATION FOR THE EDUCATIONAL AND CULTURAL ADVANCEMENT OF GIRLS, NELLORE.

1973-74 సంవత్సరమునుండి అనగా ఆగష్టు 1973 నుండి హైస్కూలు, ఎలిమెంటరీ స్కూళ్ళలో చదువుచున్న బాలికలకు, 16 సంవత్సరములలోపు వయస్సువారికి భోజనవసతి వగైరా సదుపాయములతో పై అనో యేసను ఆవరణములో హాస్టలు ప్రారంభించబడును. విద్యార్థినికి, విద్యాసంవత్సరమునకు రూ. 350 లు (మూడువందల యాభైరూపాయలు) మించకుండ రుసుము వసూలుచేయబడును. దరఖాస్తులు సెక్రటరీకి యీ దిగువ అడ్రసుకు పంపవలెను.

సెక్రటరీ.

ఆల్లాడి అన్నపూర్ణమ్మ,

సుబేదారుపేట, నెల్లూరు.

— కమిటీ —

తిక్కవరపు రామిరెడ్డి (ప్రెసిడెంటు), ఏనుగ పట్టాభిరామరెడ్డి, సి. క్రిష్ణస్వామి అయ్యంగారు, అన్నదేవుల వెంకటరామరెడ్డి, ఎ. చెంగయ్య, సి. యస్. మాధవరావు (మెంబర్లు).



కల నిజమయింది ఇల్లు సొంతమయింది

సిండికేటు బ్యాంకువారి సహాయఫలితంగా

ఆవిడ జీవితకాలంపు కల నిజమైంది.

సూక్ష్మబుద్ధిగల గృహిణి కాబట్టి ఆవిడ తన భవిష్యత్తుకు ముందుగానే పథకాలు వేసుకొంది. మీరుకూడా అలాగే చేసి ఓ ఇల్లు కొనటానికో లేక నిర్మించుకోవటానికో కావలసిన సాధన సంపత్తులు పొందండి.

సిండికేటు బ్యాంకువారి క్యుములేటివ్-కమ్-హౌసింగ్ డిపాజిట్టు స్కీము మీ కలను నిజం చేయటానికి తోడ్పడుతుంది. స్కీములో ఈరోజే చేరి మీ భవిష్యత్ గృహానికి పునాదులు వేయండి.

మా క్యుములేటివ్ డిపాజిట్టు లేక క్యుములేటివ్ ఆన్యుటీ డిపాజిట్టు స్కీములో చేరి మీ యింటిని నుఖప్రదం చేసుకొనండి. రక్షణాత్మ పొందండి.

మీ కింకా ఏవైనా వివరాలు కావాలంటే మా 590 బ్రాంచీలలో ఏ ఒక్క దానికైనా విచ్చేయండి.

— స్వశక్తిమీద నమ్మకాన్ని కల్గించే బ్యాంకు

సిండికేట్ బ్యాంక్

ప్రధాన కార్యాలయము: మణిపాల్ (మైసూరు రాష్ట్రం)

కె. కె. పై. మానేజింగ్ డైరక్టర్

SB/32 Tel

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

శరీఫ్ రాక

గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీఫ్ ఆగస్టు మధ్యలో-బహుశా 15 తేదీ కావచ్చు- నెల్లూరు సందర్శిస్తారట. అధికార యుతంగా ఇంకా వర్తమానం రాక పోయినా, అనధికారయుతంగా ఆయన రాక ధృవపడుతున్నది.

వెన్నెలకంటి రాఘవయ్యగారు యానాదుల పరిస్థితులు చూడ్డను రమ్మని అహ్వానించారట. గూడూరు తాలూకా నక్కలూరులో ఒక రైతునగర్ ఏర్పాటు చేస్తాను, ప్రారంభోత్సవం జరపండి అని అడిగితే, ఏదైనా చెయ్యాలంటే చెయ్యండి గాని, ఉత్సవాలకు రానన్నారట. ఇప్పుడు అంతటికి, అన్నిటికి 'శరీఫ్ శరణం గచ్ఛామి' అయిపోయింది!

సభలు, మాలలు, విందులు, పొగడ్తలు రాజకీయవాదుల స్వాగత సన్నాహాలు; ఐ. సి. యస్. ఆఫీసరైన శ్రీ శరీఫ్ కూడా అందులో పోటీ పడుతున్నట్లున్నారు. పత్రికలలో వచ్చే బొమ్మలు, వ్యాఖ్యానాలవల్ల ఏర్పడిన అభిప్రాయమిది. పొరపాటైతే క్షమించండి.

వుందినవి. రైల్వేకు చెందిన వస్తువులను దొంగతనంగా తెచ్చి అమ్మకానికి వ్యాపారస్తుడట అతను.

వాహనాల స్పీడును అదుపులో పెట్టే ప్రయత్నమే చేయడంలేదు పోలీస్. ఇటీవలలో తరచు వేగాన్ని పరీక్షిస్తూ చర్యలు తీసుకునేవారు.

కొత్త జిల్లాజడ్జి

ఇటీవల జరిగిన జిల్లాజడ్జి సెలక్షన్లలో నెల్లూరీయుడు, హైకోర్టు యువన్యాయవాది శ్రీ మాకాని నారాయణరావు ఎన్నికయ్యారు. నారాయణరావు మూల పేటవాసి; స్వర్గీయ మాకాని నారాయణ స్వామి కుమారుడు; మన 'మణిమెడికల్స్' యజమాని శ్రీ మాకాని వెంకటరావు తమ్ముడు. పిన్న వయస్సునే ఉన్నత పదవి పొందిన నారాయణరావుకు మా అభినందనలు.

జిల్లాజడ్జి ఇంటర్వ్యూలకు మనజిల్లానుండి ఐదారుగురు లాయర్లువెళ్లారు; కానీ ఒక్కరూ సెలక్టుకాలేదు.

రోజుకు పదివేలు!

దెయ్యం వదలిపోయిందని సంతోషించాం, కాని వదలినట్లేవదలి మళ్లీ గట్టిగా తగులుకున్నది! ఆ మ్యూజిక్ మెంటు 'భూతల స్వర్గం' మూడునెలలతర్వాత గుడారం ఎత్తివెయ్యాల్సివుండినా, ఇప్పటిదాకా కదిలే సూచనలు కనిపించడంలేదు. పోయిన నెలాఖరుకు లైసెన్సుగడువు తీరింది; కాబట్టి 'ఇక దయ చెయ్యండి' అని మునిసిపాలిటీవారు నోటీసు యిచ్చారు. ఆనోటీసుకు తగిన వ్యవధిలేదని, కారణాలుచూపి అమ్యూజ్‌మెంటు అసాములు హైకోర్టుకెక్కి దానిమీద స్టేతెచ్చారట. ఇక ఆ వ్యవహారం కోర్టులో తేలేదాక యిది ఇక్కడ రంగరంగవైభవంగా కొనసాగుతుంది.

రోజుకు పదివేలట అమ్యూజ్‌మెంటు ఆదాయం. ఎంత లాభసాటిగా సాగుతుందో చూడండి! దీన్నిబట్టి మా నెల్లూరు ఎంతగా సొలువుదోపిడికి గురియవుతున్నదో, లక్కీ బోర్డు జాడ్యం ఎంతప్రబలంగా అల్లుకుపోయిందో, మనలో జూదలౌల్యం ఎంత విపరీతంగా జలిసిపోయిందో వూహించుకోండి!

అమ్యూజ్‌మెంట్ అవతరణకు వెనుక పెద్దకథే వున్నట్లుంది. స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా, ఆవేశకలు వైభవంగా నిర్వహించడంలో ఒక భాగంగా ఈజాదగృహానికి లైసెన్సు యిచ్చారట. దొంగల వద్ద అర్నెల్లకు తక్కువ మోపగా యన్నట్లు ఆరజతోత్సవాలు ఎప్పుడో అయిపోయాయి, ఈ లక్కీబోర్డు యిప్పుడు దాపురించింది. ప్రారంభించిన నాటినుండి మూడు నెలలు-అని లైసెన్సు యివ్వడం దట దీనికి! లైసెన్సు యివ్వడానికి పోలీసు విముఖత వెల్లడిచేయగా, అప్పటి మునిసిపల్ అధికారులు పోలీసుభయం నిరాధారమైందని కొట్టిపారేసి లైసెన్సు ప్రసాదించారట.

వ్యవహారం కోర్టులోవుందిగనుక వ్యాఖ్యానించడం మంచిదికాదు

వేదాంతాచారి మరణం

'ఎక్సైజ్ ల్యాండ్ యాక్ట్'లో అథారిటీ అని పేరుపొందిన న్యాయవాది శ్రీ వి. వేదాంతాచారి 25 తేదీ మద్రాసులో కాలధర్మం చెందారు. వీరు కొంతకాలంగా హృద్రోగంతో బాధపడుతున్నారు. వీరి వయస్సు 71. భార్య, ముగ్గురు కుమారులు, నల్గురు కుమార్తెలు వున్నారు.

శ్రీ వేదాంతాచారి వెంకటగిరి ఎస్టేట్ న్యాయ సలహాదారుగా చివరివరకు పనిచేస్తున్నారు. నెల్లూరును వదలి మద్రాసు చేరిన తర్వాత హైకోర్టులోను, సుప్రీంకోర్టులోను ప్రాక్టీసు చేస్తుండినారు.

వారి కుటుంబానికి మా సంతాపం తెలియ చేస్తున్నాము.

దారుణ దృశ్యం

25 తేదీ రాత్రి పెద్దాసుపత్రి- సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మధ్య ట్రంకురోడ్డుమీద వస్తుండిన ఒక ఒంటెద్దుబండిని ఏదోవాహనం కొట్టేసిపోయింది. బండి తోలుతుండిన యువకుడు గులాబ్‌షా కల పచ్చడైపోయింది. అబ్బ! ఆ దృశ్యం చూడలేకపోయాము; కండ్లు భగ్గుమను కమ్మేట్లుగా

సత్యవేడు హత్య త్రోసివేశారు!

సత్యవేడు సమితి అధ్యక్షుడు శ్రీ ఈశ్వర వాక వేణుగోపాలరెడ్డి హత్య కేసును త్రోసివేశారు. ముద్దాయిలు కామిరెడ్డి రామచంద్రారెడ్డి, మన్నె శ్రీహరి, వాకాటి ప్రభాకర రెడ్డి, వాకాటి సుధాకర రెడ్డి, నన్నారెడ్డి భాస్కరరెడ్డిలపై నేరం రుజువు కాలేదంటూ అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ పి. రఘునాథశాస్త్రి 25 తేదీ తీర్పు యిచ్చారు.

వేణుగోపాలరెడ్డి మార్చి 9 తేదీ రాత్రి 7 గంటలప్పుడు తడకండి స్వగ్రామమైన రాచపాళ్ళిగకు పోతుండగా, రాజకీయ ఈర్ష్యాద్వేషాలు వంశాయితీ ఎన్నికలనాటి స్పర్థలు మనస్సులో వుంచుకొని, ముద్దాయిలు కర్రలతో కత్తులతో ఆయన్ను ముట్టడించి చంపారని ప్రాసిక్యూషన్ కథనం. ఈ కేసులో హతుని మరణవాఙ్మూలాలుతప్ప ప్రత్యక్ష సాక్ష్యం లేదు.

ముద్దాయిల తరపున గూడూరు న్యాయవాది శ్రీ బి వీరాస్వామి నాయుడు. శ్రీ బి. వేణుగోపాలరెడ్డి (సూళ్ళూరుపేట); ప్రాసిక్యూషన్ పక్షాన అడిషనల్ పి పి. శ్రీ సి. రామకృష్ణ వాదించారు.

ట్రాన్స్‌ఫర్లు

కావలి సబ్ జడ్జి శ్రీ ఎం శ్రీరామారావు కర్నూలుకు ట్రాన్స్‌ఫరయ్యారు. అక్కడినుండి శ్రీ ఎం. రంగారెడ్డి కావలికి వచ్చారు.

కోవూరు డిస్ట్రిక్టు మున్సిఫ్ శ్రీ బి. సుబ్రహ్మణ్యం విజయవాడకు అడిషనల్ సబ్ జడ్జిగా బదలీ అయ్యారు. వారి స్థానం యింకా పూరింపబడలేదు.

సంతపేట హంతకుడు పట్టుబడ్డాడు!

మన పోలీసును అభినందించ దగిన సంగతి - సంతపేట ఆంజనేయస్వామి వీధిలో 10 తేది సాయంకాలం ఒమ్మెన రంగమ్మ అనే వైశ్యవృద్ధురాల్ని హత్యచేసి, ఒంటిమీది నగలు దోచుకపోయిన హంతకుణ్ణి 22 తేదీ పోలీసు పట్టేసింది. హంతకుడి పేరు అక్కగసుబ్రహ్మణ్యం, వయస్సు 25 సంవత్సరాలు సంతపేట హాస్పిటల్ రోడ్డులో కాపురంవుంటూ, రిక్షా తొక్కుకొని బ్రతుకుతుండేవాడట.

అతనికి యిటీవల పెళ్ళిచేసుకోవాలని సద్బుద్ధి కల్గింది. మరి పెళ్ళంటే మాటలా! నగానట్రా, డబ్బు దస్కం కావాలికదా? అవి సులభంగా ఎక్కడ దొరుకుతాయా అని చూదాడు సంతపేటలో ఒంటరిగా కాపురంవుంటూ, సాయంకాలమైతే ఒంటినిండా నగలు అలంకరించుకొని, వీధిలో కూర్చొని కబుర్లు చెప్పుకునే పద్మావతమ్మ అతడి కంట్లోపడింది. ఆమెను కాజేస్తే కావల్సినంతసొమ్ము దొరుకుతుందని, ఆ తర్వాత దర్జాగా పెళ్ళిచేసుకొని జల్సాగా బ్రతకవచ్చని ముచ్చటపడ్డాడు.

హత్య జరగడానికి నాలుగైదు రోజుల ముందు అతనికా ఆలోచన పుట్టింది వెంటనే ఒక కత్తి తయారుచేసికొని, దాన్ని ఎప్పుడూ జేబులో పెట్టుకొని తిరుగుతుండేవాడట. ఎక్కువగా ఆంజనేయస్వామి వీధిలోనే రిక్షా నిలుపుకొని వుండేవాడట.

ఇంతలో పద్మావతమ్మ అక్క హతురాలు రంగమ్మ సంతపేటకు వచ్చింది. ఆమెరాక అతడికి కాస్త యిబ్బందికరంగా తోచినా, చివరికి ఎవరో ఒకర్ని చంపేసి తన కార్యం నెరవేర్చుకోవాలని నిశ్చయించుకున్నాడట. 10 తేదీ మధ్యాహ్నం అదేవీధిలో వున్న సారాయి అంగట్లో కడుపారా సారాయి సేవించి, పద్మావతమ్మ యింటి ఎదురుగా రిక్షాని వుంచి వైరాయింది కాపుకాదాడట.

మధ్యాహ్నం 3 గం. సమయంలో పద్మావతమ్మ యింటికి తాళంవేసి పద్నె వెళ్ళింది. పద్మావతమ్మ పొరుగింటికి కలక్షేపానికి వెళ్ళింది. వాళ్ళు యిప్పట్లోవచ్చే రారని హంతకుడికి తెలుసు-అదను దొరికింద. 4-30 గంటప్పుడు వాడు పద్మావతమ్మ యింట్లోకి దర్జాగా వెళ్ళి, తలుపుల బిగించేసి, ఉయ్యాల బల్లమీద అదమరచి నిద్రపోతున్న రంగమ్మను కత్తితో గుండెలమీద ఒక్కపోటు పొడిచాడు. ఆమె 'ఎవరూ' అని అరుస్తూ క్రిందపడిపోయింది. ఆమెనోరుమూసి, వీపుమీద మెడమీద మరినాలుగుపోట్లు పొడిచి; ఎనిమిది బంగారుగాజులు, బంగారు గొలుసు త్వరితంగా ఒలుచుకొని జేబులో వేసుకొన్నాడు. ఆపాతవతంలో వాటిలో రెండుగాజులు తెగిపోయాయి. రక్తం కారుతుండగా, అట్లాగే మొండుగదిలో మెట్లెక్కాడు. అటు వెళ్లడానికి వీలులేకపోవడంతో తిరిగివచ్చి, రక్తవుమరకలబొక్కా విప్పేసి కత్తి, చేతులు టవల్‌తో తుడుచుకొని, శవం వద్దకు వెళ్లి, చచ్చిపోయినట్లు నిర్ధారణ చేసుకొని, ఆమెమూతిదగ్గర బొక్కాపెట్టి, కత్తి, టవలు అక్కడేపారేసి, నగలతో వచ్చినదారినే వెళ్లిపోయాడట. అక్కడనుండి నేరుగా పెన్నబ్రిడ్జి తుక్కంగాయిపాటు మాదిరింగి, యిల్లుచేరాడట. ఇంట్లో నగలు పాతిపెట్టాడు.

పోలీసు రంగమ్మ శవం వద్ద రక్తంలో కనిపించిన కాలిముద్రలను, మెట్లమీది నెత్తుటిబొట్లు ఆధారంగా హంతకుడికి దాదాపు తగిలివుండాలని నిర్ణయించుకుంది. పోలీసుకుక్కం వచ్చాయి పెన్నతీరం వరకూ ఎక్కడెక్కడో తిరిగాయి వాటివల్ల అయినేమీ తేలలేదు.

పోలీసుకు దరికో రిక్షావాళ్ళపైన అనుమానం కల్గింది; నిఘావేశారు. 22 తేదీ మధ్యాహ్నం హంతకుడు బంగారు నగలు తీసుకొని, గిడ్డంగి వీధిలో అమ్మడానికి పోతుండగా పోలీసు వెంబడించి పట్టేసింది. వాడు వెంటనే తననేరాన్ని ఒప్పుకున్నాడట. పోలీసును తనయింటికి తీసుకెళ్ళి మిగతానగలకూడా అప్పగించేసి, జైలుకి చేరిపోయాడు!

పోలీసుకుక్కలు జాడతీస్తేలేక పోవడంతో హంతకుడు పట్టుబడ్డాడా అన్న అనుమానం ప్రబలింది. పైగా రోజురోజుకూ పుకారుపుట్టుకరావడమెదరైంది' పోలీసు వాటినిపట్టించుకోకుండా, హంతకుణ్ణి పట్టుకోగల్గినందుకు వందిపేరు తెచ్చుకోగల్గింది ఎస్. ఐ. శ్రీ డి. జనార్దనరెడ్డి ఈ దర్యాప్తులో ప్రత్యేక శ్రద్ధతో కృషిచేశారట.

శుభాకాంక్షలు

నెల్లూరీయులలో ఇంగ్లీషు సినిమాల పిచ్చి రేకెత్తించి, దక్కని గర్వపాత్రతను పెరొందగన్న 'లీలామహల్' మొన్న వంద వర్షోత్సవాన్ని జరుపుకున్నది. వారికి మా శుభాకాంక్షలు.

పునఃప్రారంభం

ఒరెంటుకోత, మైరామారుత వగైరా ఈతిబాధలవల్ల ఎనిమి నెలలక్రితం మూత పడిన పూర్ణా బిస్కెటు ఫ్యాక్టరీ 27 తేదీ పునఃప్రారంభమైంది. విజయోస్తు!

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పట్టి 1-కి	720-00
దొంగసంబర్లు (కో29)	,,	650-00
ఐ. ఆర్. 20	,,	640-00
కేసర్లు	,,	560-00
పత్తిం	,,	1230-00
జొన్నలు (హై)	,,	850-00
రాగులు	,,	900-00
ఉలవలు	తూము 1 కి	70-00
పిల్లిపెసలు	,,	75-00
పచ్చపెసలు	,,	105-00
మినుములు	,,	110-00
వేరుశనగకాయలు	10 కి.	30-00
వేరుశనగనూనె	10 కి.	87-20
బంగారు	సవరఎత్తు	252-00
వెండి	10 గ్రా	6-70

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం.
జన్నవాడ.

ఈ క్రింది కార్యక్రమముప్రకారం శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయివారలకు ఉత్సవములు కన్నులపండువుగ జరుగును భక్తులు విచ్చేసి సేవించవలసిందిగా కోరుచున్నాము.

5-8-73 ఆదివారం రాత్రి "వెండి నందిసేవ"
ఉభయకర్త:
శ్రీ వి. ఆదినారాయణరెడ్డిగారు - పెనుబర్తి.

6-8-73 తేది సోమవారము శ్రీ మల్లికార్జునస్వామివారికి
లక్ష బిల్వార్చన

7-8-73 మంగళవారం శ్రీ కామాక్షితాయివారికి
లక్ష కుంకుమార్చన
ఉభయకర్త:
పార్లపల్లి అనసూయమ్మ, ఈదగాలి.

— ఇట్లు —
కార్యనిర్వహణాధికారి. ట్రస్టుబోర్డు మెంబర్లు.

దయచేసి ఒక్క క్షణం...!!

మనిషికి ముఖ్యమైనది రక్షణ మీకు తెలుసుగా! రక్షణలు అనేకరకాలు! వాటిలో ప్రధానమైనది పాదరక్షణ. మీకు పాదరక్షణ కావాలిగామరి! తప్పదుకనుకనే కొనండి! "అరుణావారి" పాదరక్షలు. అవి మీకు ఆనందాన్నేగాక అందాన్నికూడా సమకూర్చగలవు. అవి మీవద్ద వున్నంత కాలం. హాయినీ, ఏదో... అనుభూతిని కలిగించగలవు.

రండి! రక్షణపొందండి!! మీరు గూడూరుపట్టణానికి వచ్చినపుడు హస్పిటల్‌రోడ్డులోవున్న మా రిటైల్ "షో రూం"కు దయచేయండి. అక్కడ మీకు నచ్చిన, మీరు మెచ్చిన పాదరక్షలు తీసుకొనండి. వెల సామాన్యం!!!

రకరకాల జోళ్లు
రమ్యమైన జోళ్లు

★

నాజూకైన జోళ్లు
నాణ్యమైన జోళ్లు

అరుణా షూ స్టోర్సు
H. O. విజయవాడ-3.

హైదరాబాదులేఖ (మొదటిపేజీ కొరవ)

అంగీకరించాలని కోరవచ్చు విధివిధిగా ఆయన ప్రధాని ఇందిరమ్మ గారికి గతం రాజీనామాకూడా అంగీకరించలేకపోయినా అర్ధాంగీకారం అని మౌనంగా పూరకుం టారు. అందువల్ల తెలంగాణా వేర్పాటు కాంగ్రెసు వాదుల కేంద్ర నాయకులకు సమస్యేగాదు. కాంగ్రెసు, ప్రజలకర్మ ప్రజలతోనే సంబంధమని డాక్టరు చెన్నారెడ్డి చెప్పినప్రతి కాంగ్రెస్‌నాయకుడు సమయం వచ్చేవరకు చెప్పరే.

పరిష్కారమార్గంపై స్థూలంగా పి. వి. నాయకత్వంగల తెలంగాణా వమైక్య వాదులకూడా తమనమ్మకాన్ని కేంద్రనాయ కులకు తెలియజేశారు. గత నవంబరులో కేంద్రనాయకులు ఒక్క ముల్కీసమస్యనే తప్ప ఇంకొకదానిని ఇప్పుడు చర్చించేవి లేదన్నారు. ఈనాడు వారిమైఖరిలోకూడా మార్పువచ్చింది. సమైక్యాంధ్ర పరిధిలో తెలివైనదైన పరిష్కారమార్గం వారుకోరిం చేది. అంటే ఆంధ్రులను రెచ్చగొట్టే సూత్రాలుగావుండవు; తెలంగాణా జనాన్ని కించపరిచే పదాలుండవు. రాబోయే పరిష్కారమార్గ ముల్కీఅనే మాటనెనిషిద్ధంగా రాష్ట్రంలో అన్నిప్రాంతాలకు ఒక్క తెలంగాణాకేగాక ఉద్యోగావకాశాలకు రక్షణ కల్పిస్తుంది రాజధానిని చెప్పకుండానే ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించడం ద్వారా హైదరాబాదునగరంగా రూపొందిస్తారు. ప్రాంతీయసంఘం కీలకమైన అభివృద్ధిబోర్డు అవుతుంది. అంటే అందరికి పట్టుబట్టలు, వెంకిల్లారు ఇచ్చి బహూకరిస్తారు. ఒక ప్రాంతాన్ని అధికంగా చూడడంగాని, ఏ ఒక ప్రాంతాన్ని న్యూనతగా చూడడం గాని వుండదు. అంటే పదిహేనేళ్ల తర్వాత రెండు ప్రాంతాలను నిజంగా సమైక్యం చేసే కార్యక్రమం ఈనాడు ప్రారంభ మవుతున్నదన్నమాట.

పరిపాలనావిభాగంలో జరుగుతున్న యీమార్పును శాసనసభ్యులందరిచేత ఆమోదింపచేయడం ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబచడమే గదా! అయితే ఇలా వ్యతిరేకించినా అసమ్మతివర్గీయులు పి.వి.వర్గంతో కొన్నిషరతులమీద రాజీపడడానికే సిద్ధపడుతున్నారు. అందుకనే పార్టీనాయకుని ఎన్నికకు పోటీ అనివార్యంకానే వైఖరి మార్చుకున్నారు. కేంద్ర నాయకులుకూడా పి. వి. నే బలపర్చాలనే దృష్టిలో లేరు. కావాలంటే సభ్యులను ఆకట్టుకోవడానికి సహాయంచేయడానికి సిద్ధమన్నా ఆయన బలాబలాలను ఆయన్ను వదిలేస్తారు. ఇప్పటికిదే నిర్ణయం. ఎలాగూ తెలంగాణానాయకుడు ముఖ్యమంత్రికావాలని అందరూ అంగీకరిస్తున్నారు. పి. వి. వర్గంతో రాజీకుదరకపోతే నూకల రామచంద్రారెడ్డిని కేంద్ర నాయకులు అంగీకరిస్తే పోటీపెడతారు. కాని పి.వి. తో పోటీకి రామచంద్రారెడ్డి అంగీకరించకపోవచ్చునట. అటువంటప్పుడు రాజపల్లును తెరకెక్కిస్తారట. ఏమయినా పోటీకంటే సామరస్యంతో అన్నిగ్రూపులకు ప్రాతినిధ్యం అనే ప్రాతిపదికే వాతావరణం అనుకూలంగా వుంది.

మరి రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వం కూడా యీ దెబ్బలోనే తేల్చాలని కొందరి వాదం. ప్రభుత్వంలో ప్రాతినిధ్యం ఎంతవున్నా ప్రదేశ్ కాంగ్రెసుమాత్రం తమ చేతిలోనే వుండాలని బ్రహ్మానందరెడ్డీయులు కోరేది. ఎందుకంటే కాంగ్రెసంస్థ చేతిలో వుంటే వచ్చే ఎన్నికలకు ఉపయోగం కదా! మంత్రివర్గం కేబినెట్‌లో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షతకు వారిఅభ్యర్థి విజయభాస్కరరెడ్డి. విజయభాస్కర్‌లో ఈనాడు వ్యగల్ప, దండలేని కార్యదక్షత వుంది. రాయలసీమలో ఆయనను నరికాగలవాడు పిడతల రంగారెడ్డిమాత్రమేనని రాజకీయ వాదుల భావన. తెలంగాణాకు పార్టీనాయకత్వం ఇచ్చినప్పుడు రాయలసీమకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షత్వం కోరడం సబబేగదా! ఈ పదిహేను సంవత్సరాలలో రాయలసీమకు యీ గౌరవం దక్కడం ఇదే మొదటిసారి కావచ్చును.

అయితే అనుకోకుండా మనరాష్ట్ర రాజకీయాల్లో కొత్తమార్పు ఏమంటే అధ్యక్షపీఠానికి నాయకుడుగా ప్రస్తుతించబడిన నీలం సంజీవరెడ్డి మళ్ళీ ఇందిరా కాంగ్రెసులో ప్రవేశించే అవకాశం! ఒకటి రెండు నెలల్లో ఇవి జరిగే సూచనలు కనపడుతున్నాయి. దేశమును ప్రేమించుట తెలిసినవాడు కనుక ఆయనకు సేవచేయడం, లాభం పొందడంకూడా తెలుసు. దేశం ఎదుర్కొంటున్న క్లిష్టస్థితిలో ప్రధానికి సరియైన సలహాలు ఇవ్వగలవారంతా కాంగ్రెస్‌నుండి దూరంగావడం ఆయనను క్లేశపరిచింది. ఈ పరిస్థితిలో ఇందిరాగాంధీకి తోడ్పడాలనే ఆత్రుత కలిగింది. పాత కాంగ్రెసు ఏ విధంగా బలహీనపడి వ్యర్థమయిందోకూడా ఆయనకు బాధ కలిగించింది. ఆ కారణంగా కొత్త కాంగ్రెసును ప్రతి దేశసేవా పరాయణుడు బలపర్చాలని ఆయన అభిప్రాయం. వినోబావంటి లోకాతీత వ్యక్తి అందరిని సంధానపరచి, కాంగ్రెసును పటిష్టం చేయాలనే కోరిక ఆయనలో ప్రబలంగా కలిగింది.

అందుకోసమే కొద్దిరోజులు నాలుగు రాష్ట్రాలు తిరిగి పాత స్నేహితులను కలిసి అభిప్రాయాలను కలబోసుకొని కొత్తపద్ధతి ఆయన అవలంబించవచ్చును. అప్పుడే కామరాజ్‌ను కలిసి దేశ పరిస్థితులను చర్చించారు. పాతకాంగ్రెసును కొత్త కాంగ్రెసులో కలపాలని వారికృషి. పాత కాంగ్రెసులోవుండి, కొత్త కాంగ్రెసు అభిప్రాయాలకు, పాలసీలకు అనుగుణంగా వారిని ప్రధాని ఇందిరకు బాసటగా నిలపాలని (అవసరం అయితే మతం పుచ్చుకొనైనా సరే) ఆయన ఆరాటం. ఇలాగ పోనిస్తే దేశ మేగతి అవుతుందో అని ఆయన ఆవేదన.

దీని పర్యవసానం సంజీవరెడ్డి, వీరేంద్ర పాటిల్, హితేంద్ర దేశాయి, కామరాజ్‌లతో సహా కొందరు త్వరలో ఇందిరా కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యపడ నక్కరలేదు. పదవుల కోసం కాకున్నా సంజీవరెడ్డి తమ కాంగ్రెస్‌లో చేరేకంటే ఆంధ్ర నాయకులకు కొంచెం బెదురు కలిగేదే. ఘటనాఘటన సమర్థుడుకదా సంజీవరెడ్డి! అందుకనే రాష్ట్రసమస్య ఏమంత పెద్దది కాదు అని తీసిపారేశాడు.

ఆయనతోపాటు కాంగ్రెస్‌లో చేరాలనుకొనే పాతకాంగ్రెస్ వారు మూటా ముల్లె సర్దుకొని ఇప్పటినుండే రెడీగా వుంటే మంచిది — కూత వినబడేసరికి మందిలో కలిసి పోయేందుకు వీలుగా! పాతకాంగ్రెస్సు అధ్యక్షుడు కాబోయే అశోక మెహతాకు బొద్దు దిగుతుందా? స్వతంత్ర సోషలిస్టు పార్టీలోకూడా అవకాశం చిక్కేదరయింది. చివరకు ఇందులోకూడా స్థానం పోతే, పాతమిత్రుడు మసానీగారి స్వతంత్రపార్టీలో చేరవల్సి వస్తుందేమో! లేదా రంగాగారి ఇటీవలప్రకటనలు, కాంగ్రెసేతర దోరణి చూస్తుంటే మళ్ళీ ఆయన కాంగ్రెసు వదలేట్టువుంది. సంజీవరెడ్డి ప్రవేశం దానిని త్వరిత పరచవచ్చు కూడా! అశోక మెహతాకు అయన దక్కవచ్చు. ఇవన్నీ అద్భుతసభావిలో మన రాజకీయాలను ప్రభావితం చేయగల సంఘటనలు.

——

ఉపాధ్యాయుల ధర్నా

తమ సమస్యలను 4-8-73 లోగా పరిష్కరించనిచో, ఆరోజునుండి కలెక్టరాఫీసు ముందు ధర్నాచేయుటకు నిర్ణయించమని నెల్లూరుజిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి కలెక్టరుకు తదధికారులందరికి నోటీస్ యిచ్చారు.

——

ఇల్లు అమ్మబడును

మద్రాసు బస్టాండ్ సమీపం, వంటి కూడలిలో నెం. 23/454 దండాయుధపురం (ప్రస్తుతం విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూలు ఉన్న ఇల్లు) 116 అంకణముల స్థలములో 33 అం. కట్టుబడి ఇల్లు వెంటనే అమ్మబడును. కుళాయి, బాంబేకక్కసు కలదు.

వివరములకు:

మామిడిపూడి ఇందిరమ్మ

23/454 ఎ దండాయుధపురం

నెల్లూరు-3.

ప్రకటన

నెల్లూరుజిల్లా కోవూరు తా॥ గోగులపల్లి గ్రామం పెయ్యల రామమూర్తి భార్య హైమావతి యెల్లరకు తెలుపరమేమనగా:

నా భర్త నాతో కలహించి దురభ్యాసాలు చేయుచున్నాడు. ఆస్తిపాస్తులు అమ్మజూచుచున్నాడు. మాకు గోగులపల్లెలోను, ఒంగోలు తాలూకా నిడమానూరు లోను ఆస్తిపాస్తులు వుంటూవున్నవి. ఎవరైనా నా భర్తవల్ల క్రయములు చేయుదురున్నా అడుమానములు వుంచుకున్నా అక్కలు యిచ్చినా, చెల్లవు నాకు, నా మైనరు కుమార్తె వెంకటశేషమ్మకు మా ఆస్తియందు గల హక్కులను బద్ధులంచవు.

— పెయ్యల హైమావతి.

నెల్లూరు I-వ అ. డి. ము. కోర్టులో

O. S. No. 256 of 73

దు స్. యం. హాస్పెరి — వాది

M/s K. P. & Co, represented by Managing Partner తిక్కవరపు కోదండరామిరెడ్డి — ప్రతివాది.

ప్రతివాదికి దావా నోటీసు

వాది దావా పరిహారములకొరకు ప్రతివాదిపై దాఖలుచేసిన దావా ప్రతివాది నోటీసు నిమిత్తం 2-8-1973 తేదికి వాయిదా వేయబడివున్నది. ఆరోజు పగలు 10 గంటలకు ప్రతివాది పైకోర్టుయెదుట హాజరై తనకుగల ఆక్షేపణలను తెలుపుకొనని యెడల దావా ఎక్సుపార్టిగా తీర్మానించబడును.

— కె. ఎ. యస్. గుప్త, అడ్వకేటు.

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

O. S. 96-72

అల్లూరు వరదారెడ్డి — వాది

(1) అల్లూరు రాఘవరెడ్డి (2) అ. లక్ష్మిరెడ్డి (3) అ. బుజ్జయ (4) అ. శ్రీనివాసులురెడ్డి (5) అ. రంగమ్మ (6) అ. వెంకట్రమ్మ (7) అ. బలరాంరెడ్డి (8) అ. రమణారెడ్డి (9) బొమ్మ వెంకటసుబ్బయ్య సాకిన్ చెన్నూరు, గూడూరు తా. — ప్రతివాదులు

పై నెంబరు దావా పెద్దూలు దాఖలా కుటుంబ ఆస్తి పంపకమునకు వాది ప్రతివాదులపై దావా తెచ్చినారు. సదరు దావా పెండింగులో ఉన్నది. వాది హక్కులకు భంగముకలుగచేయుటకు, వాదిని ఇబ్బంది పెట్టుటకు ప్రతివాదులు దావా పెద్దూలు దాఖలా ఆస్తిని ఇతరులకు పరాధీనము చేయ ప్రయత్నస్తున్నట్లు తెలియుచున్నది. వారివల్ల సదరు పరాధీనములు చేయుచుకొనువారు ఇబ్బందుల పాలగుదురు. వాదిని అది చివరకు బద్ధగించదని ఇందుమూలంగా తెలుపుట అయినది.

— ఆర్. వి. గోవిందరావు, వాది అడ్వకేటు.

ఏజంటు కావాలి

విజయవాడ లో జమీన్‌రైతు వారపత్రిక విడిగా అమ్మకముకు ఏజంటు కావాలి. వివరాలకు వ్రాయండి.

మేనేజరు - జమీన్‌రైతు, నెల్లూరు.

ఇండియన్ మెడిసిన్ సేల్సు హౌస్‌వారి

"నెర్విటాల్" (ఆయుర్వేద రసాయనము)

నరముల బలహీనతల హరించును. రక్తవృద్ధిని కలిగించును.

220 మి. లీ. రూ. 6-75 లు.

నెల్లూరులో స్టాకిస్టు:-

ది ఆర్యన్ మెడికల్ స్టోర్సు,

ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఇండియన్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్ మరియు ఇండియన్ మెడిసిన్ సేల్సు హౌస్‌వారి అన్ని ఆయుర్వేద ఔషధములు, ఇంజక్షనులు దొరుకును.



వివాహమునకు—ముందు—వెనుక పోయిన యవ్వనమును తిరుగాపొందండి.

మీవ్యాధి విరళమైనను దిగులుపడవద్దు. పురుషత్వాభక్ష్యా: ఇంద్రియ బలహీనత, కాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్ర స్ఖలితం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత, నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట.

(మదీనా వాచ్‌కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

PHILIPS

ALLWYN REFRIGERATORS AVAILABLE

Authorised Dealers:

BABU ELECTRONICS

KAPU STREET, NELLORE.

A1-12416/72

నెల్లూరు మునిసిపాలిటి

ప్రకటన

ఇందువలన యావన్మందికి తెలియజేయుటమేమనగా నెల్లూరు మునిసిపాలిటీవారు నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట మార్కెటు మిద్దెమీద కట్టబడిన మూడు షాపుకొట్లు, మరియు ఆత్మకూరు బస్టాండుకు ఎదురుగాయుండు నెం. 1 కొట్టును 9-8 73 తేదినుండి 31-3-78 తేదివరకు లీజుకుయిచ్చు హక్కును మునిసిపల్‌ఆఫీసుయొద్ద 9-8 73 తేది గురువారం ఉదయం 10 గంటలకు కమీషనరుగారిచే లేక వారిచే నియమింపబడిన అధికారులచే గాని బహిరంగముగ వేలమువేయబడును. దీనికి సంబంధించిన వివరములు సదరుపాటలో పాల్గొనదలచినవారు మునిసిపల్‌ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

నెం	వివరములు	కాలపరిమితి	డిపాజిట్టు మొత్తం	పాట్టెన్ను మొత్తం
1.	స్టోన్‌హౌస్‌పేట మునిసిపల్ మార్కెట్టు మిద్దెమీద కొత్తగా కట్టబడిన 3 షాపురూములు	9-8-73 తేది నుండి 31-3-78 వరకు	రు 100/-	2500/-
2.	స్టోన్‌హౌస్‌పేట ఆత్మకూరు బస్టాండు ఎదురుగాయుండు మొదటికొట్టు (Room No I)	డిటో	200/-	10,000/-

యం. ఏ. సుబ్బారావు,

కమీషనరు మరియు స్పెషల్‌ఆఫీసరు ఇన్‌చార్జి.

ఒంగోలులో

ఇండియన్ బ్యాంకు బ్రాంచి

27-7-73 తేది ప్రకాశంజిల్లా ఒంగోలు రామనగరునందు

ఇండియన్ బ్యాంకు బ్రాంచి ప్రారంభించబడినది.

ప్రకాశంజిల్లా కలెక్టరు

శ్రీ టి. రామచంద్రప్రసాద్ I. A. S. గారు

ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ భూమి తనఖాబ్యాంకు అధ్యక్షులు

శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డిగారు

అధ్యక్షత వహించిరి.

సభ జయప్రదముగా జరిగినది.

ఖాళీస్థలం లీజుకు

నంతపేటలో మునిసిపల్ ఆఫీసు రోడ్డులో గవర్నమెంటు ట్రైనింగుకాలేజి మాడల్ స్కూలు ప్రక్కన షుమారు 240 అంకణములుగలిగి చుట్టు ప్రహరీవున్న ఖాళీస్థలము లీజుకివ్వబడును. చిన్నపరిశ్రమలు పెట్టుకొనుటకు మోటారురిపేరు షెడ్డులకు, సినిమా హాలుకి అనువైనస్థలము. వివరములకు "జమీన్‌రైతు" ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

మంచినిమ్మ మొలకలు

2 సం॥ వయసుకలిగిన మంచినిమ్మ మొలకలు రసాయనిక ఎరువులు లేకుండా పెంచబడినవి. మనప్రాంతానికి సరిపడు నవి అమ్మబడును.

వివరములకు

హిమాలయా మైకా కంపెని

ఫోన్ : 585 - గూడూరు

ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 38 of 72.

చెంచేటి వెంకటనరసింహులు — వాది.

షేక్ మదార్‌సాహెబ్ — ప్రతివాది.

షేక్ మదార్‌సాహెబ్ S/o మస్తాన్ బడ్డుసాహెబ్ అనువారికి

పై నెంబరు దావాలో వాది నీవయిన దావా చేసియున్నందున నీకు నోటీసు నిమిత్తం తే 4-8-73 దికి వాయిదా వేయబడియున్నది. గనుక నీవు ఆరోజు పగలు 11 గంటలకు కోర్టులో హాజరై నీ సగల ఆక్షేపణలను తెలుపుకోవలసినది. లేని యెడల నీ పరోక్షమందు యక్సుపార్టీగా తీర్మానించబడును.

—యస్. మహదేవరెడ్డి
వాది ప్లీడరు.

పక్షవాతములకు రక్తపోటుకు

పోలియో మొదలగు వాతవ్యాధులన్నింటికి మందులివ్వబడును.

టి. కె. ప్రసాద్,

Regd. No. 5865

(పక్షవాత స్పెషలిస్టు)

19/133 కామాటివీధి-నెల్లూరు.

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారపడునవి-ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

గర్భపోషణకు, సుఖప్రసవమునకు

గర్భరక్షక

వేవిళ్లకు, మలబద్ధకమునకు

మాదీఫల రసాయనం

ప్రసవానంతరం బలమునకు క్షీరవృద్ధికి

సౌభాగ్య శొంఠి

68 సంవత్సరములకు పైగా ప్రసిద్ధిగాంచిన ఔషధములు

కేసరికుటీరం ప్రైవేట్ లి,

మద్రాసు-14.

ఏజంటు: సీతారామ జనరల్ స్టోర్సు, (ఏజన్సీస్) విజయవాడ.

దైవభక్తి విప్లవశక్తి సమపాళ్లలో అందించిన
భక్త తుకారాం

యుగానికొక మహాత్ముడు జన్మిస్తుంటాడు. అలాంటి యుగపురుషులలో "భక్త తుకారాం" ఒకడు.

ఇంచుమించు మూడువందల సంవత్సరాల క్రితం "దేహూ" అనే గ్రామంలో వర్తక కుటుంబంలో జన్మించాడు తుకారాం. తోటి మానవుణ్ణి కష్టాల్లో ఆదుకునే దయా సముద్రం అతని హృదయం. సాటిలేని దైవభక్తితో పాండురంగనిపై పూర్తి విశ్వాసంతో నిండుకున్నది అతని మనసు.

జగదీశ్వరుని ప్రేమించేవారికి సమస్త జగము ప్రేమపాత్రమైనది. ఎందువల్లనంటే సకల జగత్తు జగదీశ్వరుడే కాబట్టి ఈ సిద్ధాంతాన్ని పాటించాడు తుకారాం. దైవభక్తితో ముక్తిని సంపాదించాడు. విప్లవ శక్తితో (శాంతియుత విప్లవం) వ్యక్తి స్వాతంత్ర్యము, సమానత్వమువంటి మానవతాహక్కుల్ని సాధించాడు. పీడిత సామాన్య వ్యవస్థమీద మానవతావాదంతో తిరుగుబాటు చేశాడు. ఈ క్లిష్ట వ్యయత్నంలో ఎన్నో కష్టాలను ఎదుర్కోవలసివస్తుంది ఆనాటి చక్రవర్తి ఛత్రపతి శివాజి తుకారాంకు కలిగిన దండన విధించి అతని శక్తిని పరీక్షిస్తాడు. అన్ని కష్టాలలో తుకారాంను పాండురంగడే కాపాడుతాడు. మనసును మానవపూజకు శరీరాన్ని మానవసేవకు అంకితంచేసి బొందితో వైకుంఠం చేరుకుంటాడు భక్తతుకారాం. అప్పుడు దేవుడు ఒక సత్యాన్ని వెల్లడిస్తాడు. ముక్కుమూసుకొని అడవుల్లో, కొండల్లో ఏకాంతంగా కూర్చొని భగవంతుని స్మరించే మునులకంటె, నిస్వార్థంగా మానవసేవచేస్తూ, నిర్మలంగా దేవుని పూజిస్తూవుండే భక్తులకు ముందుగా వైకుంఠప్రాప్తి లభిస్తుందని చెప్తాడు. ఎంత చక్కని సూక్తి!

ప్రాచీన యుగపురుషులను గురించి తెలుసుకునేందుకు వారి జీవిత చరిత్రలు అవసరం. అలాంటి అవసరాన్ని అంజలీ పిక్చర్సు కంబైన్సువారు "భక్తతుకారాం" జీవితాన్ని చిత్రంగా నిర్మించి కొంతవరకు తీర్చగలిగారు.

"భక్తతుకారాం" చిత్రంలో కేవలం భక్తి రసానికే ప్రాధాన్యత నివ్వకుండా సమపాళ్ళలో సంఘచైతన్య విప్లవాన్నికూడా అధునాతనంగా రూపొందించారు.

గిద్దలూరు గోపాలరావు

ఈ చిత్రం చరిత్రాత్మకమైనా యిందు యీనాటి సాంఘిక సమస్యలు ప్రత్యక్షమవుతాయి. న్యాయం, ధర్మం, నీతి, నియమాలమీద నిలబడ్డ వ్యక్తికి ఎన్నిబాధలో, అన్యాయాన్ని ఆరాధించే స్వార్థునికి ఎన్ని భాగ్యభోగాలో యీ చిత్రం గుర్తుచేస్తుంది. మనిషి మనిషిని దోచుక తినటం మంచికి సమాధి కట్టడం, అంటు నిషేధం, హరిజన దేవాలయ ప్రవేశం, దైవదర్శనానికి అడుగడుగునా రుసుము వసూలు చెయ్యటం, దొంగభక్తుల ధనార్జన, ధనికుల దౌర్జన్యం, ఆడపిల్లలకు కట్నాలివ్వి పెళ్ళిళ్ళు చెయ్యలేని తండ్రుల అవస్థలు యీ చిత్రం వెలెత్తిచూపుతుంది. ఇవన్నీ యీనాటి మన నవసమాజంలోవున్న తెగని సమస్యలేగా?

భక్తిభావనతో సమతావాదాన్ని జోడించి భక్తతుకారాం చిత్రం నిర్మించిన ఆదినారాయణరావును అభినందించక తప్పదు. భక్తి ప్రబోధాన్ని, సామాజిక బాధ్యతను చిత్రం చివరివరకు అందంగా మలచగలిగిన దర్శకుడు వి. మధుసూదనరావు నేర్పును ఒప్పును ప్రశంసించకుండా వుండలేము. ఈ చిత్రంలో ప్రత్యేకించి చెప్పుకోతగ్గ సన్నివేశము స్థూలంగా కనిపించక పోయినా, చిత్రంపూర్తిగా చూసిన తర్వాత ఒక మంచి చిత్రాన్ని చూసామన్న తృప్తి ప్రేక్షకునికి కలగకుంటె.

తుకారాం, అతని భార్య జిజియా పాత్రలు చక్కగా తీర్చి దిద్దబడ్డాయి. పాండురంగడు తన అపూర్వ దైవమని తుకారాం విశ్వసిస్తే, తన భర్తే తనకు దైవంగా భావిస్తుంది జిజియా. జీవితకాలంలో కుప్పిగంతులే నటనగా పరిపెట్టుకుంటున్న అక్కినేని నాగేశ్వరరావు తుకారాంలాంటి ప్రసన్నమైన పాత్రలో చూపిన నటన పెనుతుపాను తర్వాత ప్రశాంతవాతావరణంలా కనుపించింది. చలాకీ పాత్రలలో ఎంతమాత్రం కులుకు చూపించాడో, భక్తిరసపూరితమైన తుకారాం పాత్రలో అంత ప్రశాంతంగా పరవశించి తన బరువైన నటనతో ప్రేక్షకులను పరవశింపచేశాడు నాగేశ్వరరావు.

ఆస్తిపాస్తులను అధికంగా సంపాదించాలన్న ఆరాటం కనువరుస్తూ సంసారంపై మమత పెంచుకంటూ అంజలీదేవి జిజియా పాత్రకు పరిపూర్ణత చేకూర్చింది. తన నటనలో ఒక ప్రత్యేకతను కనపరచింది.

ప్రఖ్యాత తమిళనటుడు శివాజీ గణేశన్ ఛత్రపతి శివాజీ పాత్రలో నిజంగా జీవించాడు. శివాజీ మేకప్ అపూర్వంగా అమరింది. మహాదివతి ముంబాజీపాత్రలో నాగభూషణం రాణించాడు. నర్తకి బహివగా కాదనచేసిన నృత్యం ఆహ్లాదం కలిగిస్తుంది.

చిత్రసమీక్ష

సీటూరి వ్రాసినమాటలు కొన్నిచోట్ల బాగున్నాయి. పాటలు పదిమంది పాడుకో తగ్గవి కాకపోయినా, వినదగినవిగా వున్నాయి. ఆదినారాయణరావు సంగీతం రమ్యంగావుంది. వి. యస్. ఆర్. స్వామి ఫోటోగ్రఫీ ప్రతిఫ్రేములో ప్రత్యేకంగా వుంది. ముఖ్యంగా హంపీలోని రతిమండలకు తన ఫోటోగ్రఫీతో ప్రాణంపోసి చలనం కలిగించాడు. నర్తకి కళను పెట్టు కళాత్మకంగావుంది.

మొత్తంమీద భక్తతుకారాం చిత్రంలో భక్తిరసం వర్షించి, విప్లవశక్తి విస్ఫోటించింది. ——

పంచాంగం

రవ్యాది గ్రహచారం

జులై 28 తేది శనివారం మొదలు ఆగస్టు 3 తే. శుక్రవారం వరకు వేషాది మీనపర్యంతం రవ్యాది గ్రహగతి.

రవి: పుష్యమి 3, 4 ఆశ్లేష 1 పాద కటకరాశి సంచారం.

చంద్ర: ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పూర్వఫల్గుణి, ఉత్తరఫల్గుణి, హస్త, మిధున, కటక, సింహ, కన్యారాసులలో సంచారము.

కుజ: రేవతి, 2 వ పాద మీనరాశి సంచారం.

బుధ: ఆశ్లేష 2వ పాద వక్రీ కటకరాశి సంచారం.

గురు: శ్రవణ 1 వ పాద వక్రీ మకరరాశి సంచారం.

శుక్ర: మఖ, 4 పూర్వఫల్గుణి 1, 2 పాద సింహరాశి సంచారం.

శని: మృగశిర 4, ఆర్ద్ర 1 వ పాద మిధునరాశి సంచారం.

రాహు: మూల 4 వ పాద ధనూరాశి సంచారం.

కేతు: ఆర్ద్ర 2 వ పాద మిధునరాశి సంచారం.

శ్రావణమాసం

జులై 30 తేది మొదలు ఆగస్టు 28 తేదివరకు శ్రావణమాసం.

వృష్ట్యర్థరిష్టం

ఇందు శుక్లపక్ష, కృష్ణపక్షములు ప్రబల వర్షయోగములు అధికము గాయున్నవిగాన, శ్రావణమాసం సమృద్ధి వర్షముకురియును. ధరలుహెచ్చుతగ్గులు- దేశీయ పాలనావిధాన పరస్పర క్రోధావేశ తీవ్రకరోత్పాతం.

నిర్దుష్ట వాస్తుముహూర్తం

ఆగస్టు 5 తేది మహామహోత్తమ వాస్తుముహూర్తము. ఇందు గృహనిర్మాణ, దేవాలయారంభ, వ్యాపార, వ్యవసాయ, నవీనారంభములకు చాల శ్రేయోదాయకం.

పెళ్లిముహూర్తములు

ఆగస్టు 2, 3 తేదిలు పెళ్ళిముహూర్తములు.

ఆశ్లేషకార్తె

ఆగస్టు 3 తేది ఉదయం గం 6-02 లకు ఆశ్లేషకార్తె ప్రవేశం. ఇందు మంచి వృష్టి.

జులైతిథులు

28	శని	చతుర్దశి	రా. 2-35	గం.వ.
29	ఆది	అమావాస్య	రా. 12-09	,,
30	సోమ	శ్రావణ శుద్ధ పాడ్యమి	రా. 10-00	,,
31	మంగళ	విదియ	రా. 8-00	,,

ఆగష్టుతిథులు

1	బుధ	తదియ	రా. 6-48	,,
2	గురు	చవితి	సా. 5-52	,,
3	శుక్ర	పంచమి	సా. 5-26	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

ప్రశ్నోత్తరావళి

ఎండి. ఖాదర్‌హుస్సేన్ — కావలి

పత్రికలు ఎదుర్కొనే సమస్యలను, వాటికి తగిన పరిష్కారమార్గాలను, తదితర ప్రయోజనకరవిషయాలను చర్చించవలసిన పత్రికలు నిష్ప్రయోజనకరమైన తారల పర్యటనాలతో, తారల జీవితాన వంటకాలపై, రచులపై, వస్త్రధారణపై, వ్యక్తిగత విషయాలపై పత్రిక నింపడంవల్ల ప్రయోజనమేమిటి?

★ అలాంటి విషయాలన్నీ రాస్తే పత్రికల్ని అమ్ముకోవచ్చు. ప్రజలకేమికావాలో దాన్నే అందించి వ్యాపారం చేసుకోవడం బుద్ధిమంతుల లక్షణం!

సాదు కృష్ణప్రసాద్ — గూడూరు

రామారావు, నాగేశ్వరరావు గార్ల కొన్ని ఉపన్యాసాల్లో వారి ధోరణి అభిమాన సంఘాలు అనవసరమన్నట్టుంటుంది. మీ అభిప్రాయం?

★ ఆ వారేగాక, ఆ వర్గము స్తే వారికి పూర్వరహారతులు పట్టానికి వారూ సంసిద్ధమే!

బి. ఎస్. పి. రెడ్డి — ఊటుకూరు

అక్కినేని కథ ముందుగా చదివి, పాత్రలో వెరైటీ వుంటేనే నటించడానికి అంగీకరిస్తాడట కదా? మరి 'కన్నకొడుకు' కథ చదివేప్పుడు కళ్ళుమూసుకొని వినేవాడా?

★ కళ్ళుమూసుకొని మాత్రమేకాదు; చెవులు కూడా మూసుకొనేవుంటాడు!

ఎ. రమేష్‌బాబు ఉచ్చులూరివారిపాళెం

విశ్వనాథవారి 'శ్రీమంతుడు' దెబ్బతిన్న తర్వాతకూడా 'కన్నకొడుకు' లో నటించడానికి, హేమాంబరధరరావు దర్శకత్వం వహించిన 'అదృష్టజాతకుడు' అపజయం పొందినదనితెలిసీ ఆయన దర్శకత్వంలో రెండు విభిన్నపాత్రలు ధరించడానికి నాగేశ్వరరావు అంగీకరించాడట. అన్నివిషయాలూ తెలిసిన అక్కినేని ఇలా నటిస్తుంటే ఏంచిలువ వుంటుంది?

★ దెబ్బతిన్న ప్రొడ్యూసర్లంటే ఆయనకు ప్రేమ.

సి. రఘురామన్ — నెల్లూరు

వాణిశ్రీ వివాహితా? అవివాహితా? పిల్లలెందరు?

★ అయ్యో! పెళ్ళేకాలేదు. ఇక పిల్లలెక్కడ?

ప్రశ్నలను...

పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి

కొలను బ్రహ్మానందరావు,

7-నాగేశ్వరరావు రోడ్డు,

టి. నగర్, మద్రాసు-17.

ఎ. సుధాకరరావు — నెల్లూరు

'అందాలరాముడు' విడుదలెప్పుడు? అందులో నాగేశ్వరావు ద్విపాత్రాభినయం చేస్తున్నాడా?

★ పూర్తి అయింది. ద్విపాత్రాభినయం లేదు.

ఎస్. మృత్యుంజయ — చౌదరిపాళెం

మధురగాయని ఎల్. ఆర్. ఈశ్వరికి వివాహమైందా? వయస్సెంత?

★ వివాహంకాలేదు. కానీ ఆ ధాన్స్ యిప్పట్లో ఎవరికీరాదు. ఇక వయస్సుతో పనేముంది?

ఎస్. నిర్మల — కొడివాకై

'చెల్లెలా చలమయ్యా' సంగీత దర్శకుడు సలీల్‌చౌదరి ఇంతకుముందు ఏదైనా తెలుగుచిత్రానికి దర్శకత్వం వహించాడా?

★ ఆయనపేరు సలీల్‌కాదు, సలిల్ చౌదరి. తెలుగుచిత్రానికి ఇదేమొదలు.

టి. బుజ్జయ్య — ఆత్మకూరు

అసభ్యకర, అవాస్తవిక కథాకథనాలతో చిత్రాలునిర్మించే ఈ రోజుల్లో, హైందవ సాంప్రదాయాన్ని, సంస్కృతిని అడుగడుగునా ప్రతిఫలింపజేస్తూ, ప్రతిసన్నివేశం దర్శకుని ప్రతిభకు, భావనాపటిమకు గీటురాయిగా మలచిన 'శారద' చిత్రం 'మూగమనసులు' తర్వాత ప్రేక్షకులకు గొప్ప రిలీఫ్. అది బురదలో మొలచిన కమలంగాదా?

★ ఆ చిత్రాన్ని యిక్కడ నేను చూడలేదు. కానీ చూసిన ప్రతివారూ మీరుచెప్పినట్టే మంచిచిత్రం అంటున్నారు.

కె. రమేష్ — నాయుడుపేట

'బంగారుబాబు' అంత చెత్తగావున్నా 12 కేంద్రాల్లో ఆడడానికి కారణం?

★ ప్రేక్షకులకు కావల్సింది అదేనేమో!

కె. ఈశ్వరరావు — నెల్లూరు

ఆంగ్ల చిత్రం 'టాంకరర్స్ ఆఫ్ ది గోల్డెన్ సిటీ' బోరు అనుకొంటే, దాన్ని ఆధారంగా నిర్మించిన 'దేవుడమ్మ' పరమ చెత్తగావుంది కదండీ?

★ ఆ ఇంగ్లీషు చిత్రం కథ మంచిదే. కాని 'దేవుడమ్మ' లో అది నగమే వుంచడంవల్ల, కొన్నిమార్పులు చేసినందువలన దెబ్బతింది.

ఎ. సూర్యప్రకాశరావు — రోసనూరు

యోగానంద్ దర్శకత్వంలో రామారావు, మంజుల నటిస్తున్న చిత్రంపేరు?

★ పేరింకా పెట్టలేదు.

——

హీనం, ఘోరాతి ఘోరం!

ఎనిమిదేళ్ల పసిపిల్ల చెరచబడింది!

ఆ రాక్షసుడికి రెండేళ్ల శిక్ష విధించబడింది!

నేరాలకు ఘోరాలకు నాగరికత బలిసిన పట్టణాలే పుట్టిళ్ళని, పల్లెటూళ్ళు అమాయకత్వానికి ఆటపట్టులని అనుకొంటుంటాం. అప్పుడప్పుడూ ప్రభుత్వం విడుదలచేసే నేరాల లెక్కలు చూస్తే పట్టణాలకంటే పల్లెల్లో జరిగే నేరాలు స్వల్పమైనవా అనిపిస్తుంది. ముఖ్యంగా సెక్సుకు సంబంధించినవి, మానభంగాలు పట్టణాల్లో జరిగినంత ఎక్కువగా పల్లెటూళ్ళలో జరగవనిపిస్తుంది కానీ యిప్పుడిప్పుడే మన పల్లెలుకూడా బరితెగించిపోతున్నాయి! పట్టణ విష సంస్కృతి పోని విధంగా తయారౌతున్నాయి! ఆ మధ్య గొలగమూడిలో ఒక అరవైఏళ్ల ముసలిదానిని కామకంపితుడైన పాతికేళ్ళ పశువు బలవంతంగా రోడ్డుప్రక్కన చేసి, రాక్షసంగా చెరిచి, ఆ ముసల్దిదావు బ్రతుకుల్లో పుండయ్యే దాయం చేసిన ఉదంతం 'జమీన్‌రైతు' మీ దృష్టికి, పోలీసు దృష్టికి తెచ్చింది. ఐనా ఆ కామ పశువు పట్టుబడలేదు!

ఇప్పుడు అట్లాంటిదే, అంత హీనమైందే, ఘోరమైందే– మరొక సంఘటన; ఆత్మకూరు తాలూకా పాతదేవరాయపల్లెలో జరిగింది. ప్రక్క చిత్రంలోవున్న అమ్మాయిని చూడండి. ఎంత దీనంగా, పీదగా, అనారోగ్యంగా, బలహీనంగావుందో చూడండి! ఆ అమ్మాయిని ఒక పశువు చెరిచాడు!

ఆ పిల్లపేరు ఇమ్మరాజు అంకమ్మ. వయస్సు ఎనిమిదేళ్ళు. హరిజనబాలిక. ఆగస్టు 27 తేది మధ్యాహ్నం ఆ అమ్మాయి అమ్మ పొలానికిపోయి కట్టెపుల్లలు ఏరుకోని రమ్మన్నదట. ఆమెతోపాటు మల్లెం కొండయ్య అనే పన్నెండేళ్ళ పిల్లవాడు కూడా వెళ్ళాడు. వాడాపిల్లకు అన్న అవుతాడు. ఇద్దరూ ఊరి తూర్పుగా పొలంలో పుల్లలేరుకొంటున్నారు.



అదే హరిజనవాడకు చెందిన 18 ఏళ్ల అనసలాని కొండయ్య – వాణ్ణి కొండిగాడు అంటారు– కూడా కట్టెపుల్లలకోసం అక్కడికి వచ్చివున్నాడు. ఆ మిట్టమధ్యాహ్నంవేళ, అది తుకం ఎరగని ఆ అమాయకను, శారీరక సంబంధమంటేఏమిటో కూడా తెలియని ఆ పసిపిల్లను చూచేప్పటికి ఆ పశువుకు కామప్రకోపనం జరిగిందట! వాణ్ణి రాక్షసుడు అంటే రాక్షసులే సిగ్గుపడ్తారు వీడా మానవాతివాడ!

కొండిగాడు ఆ పిల్ల వెంట పడ్డాడు. ఎందుకోకూడా తెలీదు పాపం ఆ పిల్లకు! కాస్తదూరం పరిగెత్తింది. తర్వాత వాడామెను పట్టుకొని పడదోసి తన పశుత్వం ప్రదర్శించాడు అక్కడికి కొంచెం దూరంలో ఆ పిల్ల పెదనాయన పొలంలో పనిచేస్తుంటే ఆ పిల్ల సహాయంకోసం అరచింది! 'పెదనాయనా' అన్న ఆర్తనాదం గొంతులోంచి బయటపడకముందే ఆపిల్లనోట్లో గుడ్డ దరిగేశాడువాడు. అంతే! పాపం ఆ పసిపాప నిస్సహాయంగా నిర్జీవంగా పడిపోయింది. వాడు తన కిరాతక కృత్యం నెరవేర్చుకొని వెళ్లిపోయాడు

ఆపిల్ల అన్న మల్లెం కొండయ్య దూరంగా నిల్చొని యిదంతా చూస్తున్నాడు. దగ్గరికివచ్చి తన చెల్లెల్ని రక్షించబోతే ఆ కొండిగాడు రాయితీసుకొని చంపుతానని బెదిరించాడు. వాడు దూరంనుంచే ఈ ఘోరకృత్యాన్ని ప్రత్యక్ష నిస్సహాయ సాక్షిగా వుండిపోయాడు!

శైశవదశస్సులో వున్న అంకమ్మ ఆ రాక్షసరతికి తట్టుకొని నిలబడలేకపోయింది. నిర్మానుష్యంగా వున్న ఆ పొలాల మధ్య, మండుటెండలో, శరీరం రక్తమయమైపోగా ఆ పిల్ల స్పృహతప్పి పడిపోయింది. ఆ దృశ్యం చూసి బెదిరిపోయిన ఆమె అన్న కొండయ్య వెంటనే పారిపోయి వాడకు వెళ్లి విషయమంతా పెద్దవాళ్లకు చెప్పాడు. ఇంతలో అంకమ్మకు స్పృహవచ్చి ఏడ్చుకుంటూ ఏడ్చుకుంటూ, పోలీ పోతూ తూలిపోతూ యింటికి బయల్దేరింది.

సాయంకాలం అంకమ్మను ఆత్మకూరు ఆస్పత్రిలో చేర్పించారు; మర్నాడు పెద్ద ఆపరేషను చేయాలని పెద్దాస్పత్రికి తరలించారు. దాదాపు నెలరోజులు ఆ పసిపిల్ల ఆస్పత్రిలోనే వుండి, ఎట్లాగో బ్రతికి బయటపడింది.

ఈ దుర్ఘటన జరిగిన నాటినుంచి కొండిగాడు ఊళ్ళో లేకుండా పోయాడు. వాడి తల్లిదండ్రులుకూడా పాతదేవరాయనిపల్లెనుండి కాపురం ఎత్తేశారు. పోలీసు ఆనాటినుంచి వాడికోసం గాలించి, డిసెంబరు 3 తేది ఆత్మకూరుకు ఐదుమైళ్ళదూరంలో, పొంగూరువారి ఆంధ్రక సమీపంలో, కడప–నెల్లూరు రోడ్డుమీద బస్సుకోసం ఎదురుచూస్తూ కూర్చొనివుండగా పట్టుకున్నారు.

కొండిగాడిమీద పోలీసుకేసు పెట్టింది. వాడు తనకేమీ తెలియదని, ఆ పిల్లకైన గాయాలు యింకేవో కారణాలవల్ల ఏర్పడ్డవని వాదించాడు. ఆ అమ్మాయి బావి దగ్గర కాలుజారి పడడంవల్ల దెబ్బలు తగిలాయని, రాయో పుల్లో దిగబడిందని ముద్దాయివక్కీలు వాదించాడు. దీని బలవంతంగా మానభంగం చేయబడినందువల్ల గాయాలు ఏర్పడ్డాయని, ఆ షాక్‌వల్ల కూడా ఆ అమ్మాయి దెబ్బతిన్నదని డాక్టరు సాక్ష్యం.

నెల్లూరు అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి శ్రీ రిదాక్ రహమాన్ ఈ కేసు విచారించి, 21 తేది ముద్దాయికి రెండేళ్ళు శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. వెంకటరత్నం, ముద్దాయి తరఫున శ్రీ వి. వి. సుబ్బారెడ్డి వాదించారు.

—

ఒప్పిస్తాయిస్తే ఆకరకాలకు మూడికరాలకు ఒక బస్తా అయినాయిస్తుంది. ఈవిషయంలో ఆలోచించి రైతుల దృక్పథాన్ని వారికి తెలియజేస్తున్నాము.

—

WANTED

A Trained or Untrained Graduate Teacher (Male) to teach the Children Aged 4-9 years. in English and Telugu Medium School at Vidavalur, Nellore Dt. on a monthly salary of Rs. 100/- with free quarters.

Contact with—
R. V. Gopal, B A., B ED.
"PUPILS' PARADISE"
opp- Peta Buss Stand
Allur - Nellore Dt.

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

E. A. 417 of 72 O. S. 93 of 56

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ –పిటీషనరు

3. దేగా చంద్రయ్య, మసీదుపేట, నెల్లూరు. 6. నేలూరు రాజమ్మ, గొల్లవీధి, రంగనాయకులపేట, నెల్లూరు వగైరా– రెస్పాండెంట్లు

ఇ. పి. 143/66 న 'బి' షెడ్యూలు ఆస్తికి అరంభపాట రూ. 4000 లనుంచి రూ. 2000 లకు తగ్గించవలెనని పిటీషనరు దాఖలుచేసిన యీ దరఖాస్తు 3, 6 రెస్పాండెంట్లకు నోటీసుకుగా 18-8-73 తేదికి వాయిదా వేయబడియున్నది. 3, 6 రెస్పాండెంట్లు అందుకు ఏదేని అక్షేపణ యున్నయెడల 18-8-73 తేదిన పగలు 11 గంటలకు పైకోర్టుకు హాజరై తెలుపుకొనవలెను.

—మేనకూరు మోహనరామరెడ్డి,
పిటీషనరు అడ్వకేటు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 24 of 1973

లింగారెడ్డి కోదండరామిరెడ్డి —వాది

1. వన్నారెడ్డి రామస్వామిరెడ్డి 2. వన్నారెడ్డి నారాయణరెడ్డి —ప్రతివాదులు.

SUIT NOTICE

To.

1. వన్నారెడ్డి రామస్వామిరెడ్డి S/O నారాయణరెడ్డి 2. వన్నారెడ్డి నారాయణరెడ్డి S/O రామస్వామిరెడ్డి, ఉభయులు వార్డు కు పాకిన్– అరవపాళెంగ్రామం. H/O ఎల్లశిరి, గూడూరు తాలూకా.

ఈ నెంబరు వాది ప్రాంశరినోటు బాకీ మొత్తము వగయిరాలు రాబట్టుకొనుటకుగాను మీపై దావా దాఖలుపరచినందున, అందులకుగాను మీకేమయినా అక్షేపణ యున్నయెడల తే 2-8-1973 దిన పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యింకమూలముగా తెలుపడమయినది.

వాయిదా: 2-8-73 తేది.

—వై. రామారావు,
వాదితరఫున అడ్వోకేటు.

దావా సమను

చీరాల డి. ము. కోర్టులో

O. S. No. 12 of 1973

కందుకూరి గురునాథం. —వాది.

To.

2. తిరివీధి వెంకటరత్నం, S/O వెంకటసుబ్బయ్య, పాకిన్ గండూరు వాస్తవ్యులు.

వాది ప్రయింటు వరిహోరం నిమిత్తం దావా వేసినారు. గనుక సదరు దావాలో మీరు హాజరగుటకు నోటీసు నిమిత్తం తే 14-8-1973 తేదీ [illegible] పగలు 11 గంటలకు మీరుగాని, మీతరఫు వకీలు ద్వారాగాని హాజరై అక్షేపణలు తెల్పకపోయినచో మీ పరోక్షమందు విచారణచేసి తీర్మానించబడునని ఇందుమూలముగా మీరు తెలుసుకొనవలెను.

—N. Ramachandra Rao,
Advocate for Plaintiff.

ఆఫ్గనిస్తాన్ (శివశంకరరావు)

పొరుగునవున్న ఆఫ్గనిస్తాన్‌లో ఎందుకొచ్చింది గొడవ? తెలియదు. రాజ్యం క్షణంలో మారినట్లుగా మారింది. కొత్త రాజ్యాన్ని వెంటనే రష్యా–భారత దేశాలు గుర్తించినవి.

"అంతా మాయ! దైవమాయ!" అని విమర్శకులు విస్తుపోతున్నారు.

ఆఫ్గన్ సీమతో మనకు మైత్రివున్నది. మనకు దానికీ మధ్యలోవున్నది పాకిస్తాన్. ఆఫ్గన్ సీమ పొరుగున రష్యా – ఇరాన్ సీమలున్నవి. ఇరాన్ అమెరికాకు అతి సమీపంగా వున్నపుడు, ఆఫ్గన్‌సీమ రష్యాకు మరింత దగ్గరగా రావటం ముదావహం. దీని ప్రభావం చైనామీద పడకమానదు.

ఆఫ్గన్‌జనాభా 1,61,13,000. ఆంధ్రరాష్ట్రం తీరినా, రెండుముక్కలలో దేనికి జనాభాలో సరిపోదు. అదీ సైజు. విస్తీర్ణం 253,861 చదరపుమైళ్ళు పర్వతప్రాంతం. మన సరిహద్దుగాంధి నడిపే పఠానుల నివాసాలు.

ఇరాన్ తన పాక్ సరిహద్దునగల బలూచీ ప్రాంతంలో పైకాయింది. అఖిల బలూచీ విమోచనోద్యమాన్ని అణచటంలో పాక్‌సీమకు గట్టిగాసాయపడితే (అందుకు అమెరికా అపేక్ష చెప్పకపోతే)– కాబూల్‌లో కాలక్షేపంచేసే మన సరిహద్దుగాంధిని గట్టిగాబలపరచి, పఠానిస్తాన్ ఉద్యమానికి ఆఫ్గన్ సీమ అన్నివిధాలా సాయపడితే– రష్యా వెనకవుండి శెభాష్ అంటే, అమెరికా ఆక్షేపించే వీలేలేదు.

నిన్నగాకమొన్న అమెరికాతో భాయి–భాయిగా చేతులుగల్పిన రష్యా– నేడే ఆ అమెరికా అండదండలనపొంది పెద్దయెత్తున స్తోమతను సంపాదించిన ఇరాన్ ప్రక్కనే– ఆఫ్గన్ సీమను ప్రోత్సహిస్తున్నది. దీని పరిణామం గమనించదగినది.

' ' '

ఆఫ్గనిస్తాన్ అనగానే గుర్తుకువచ్చేది అమానుల్లాఖాన్! టర్కీని ఆధునిక ప్రపంచంలోకి గౌరవప్రదంగా తెచ్చిన ముస్తఫా కెమల్‌పాషా మరపురానివాడు. అట్లే అమానుల్లాఖాన్!

ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరం అనేకదేశాలలో అనేక మార్పులు వచ్చినవి. ముఖ్యంగా ఆసియాసీమలు యూరప్‌తో సమానంగా ఆధునిక నాగరక జీవనంలో తులతూగవలెననేమహదాశయం ఆ మహాఖండంలోని కొందరు మహనీయులకు కలిగింది. అట్టివారిలో అగ్రగణ్యుడు అమానుల్లాఖాన్.

ఆనాడు ఆఫ్గన్ సీమకు రాజు అమానుల్లా. అందువల్ల కింగ్ అమానుల్లాఖాన్ అనేవారు. తనదేశంలో విద్యావ్యాప్తికై పూనుకున్నాడు. ప్రగతికి అటంకం కలిగించే ఆచారాలను ఆయన తొలగించి ప్రజలకు ఆనందాన్ని కలిగించాడు వ్యావసాయికంగా, పారిశ్రామికంగా అభివృద్ధిని కూడా ఆయన సాధించేవాడు

ఇంతలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు కన్నుకుట్టింది. తమ అధీనంలో వుండిన ఇండియా ప్రక్కనగల ఆఫ్గన్ సీమలోని పార్వతేయులు (అది పర్వతరాజ్యంగదా!) కళకళలాడుతూ పైపద్ధారంటే, ఇంకేమున్నది?– ఈ భావనతో కింగ్ అమానుల్లాఖాన్‌పై కుట్ర సాగింది. దారినపోయే వారికి దాహంపోసే నౌకరిలో వుండిన బాదాషాకో అనే వ్యక్తిని ఎగదోశారు ఆఫ్గన్ సమాజంలోని సంకుచితవాదులు, అభివృద్ధినిరోధకులు, బ్రిటిష్ సామ్రాజ్యవాదపు ఏజంట్లు అంతాకలిసి తిరుగుబాటును లేవదీశారు. దీనిని ఎదుర్కొనేశక్తి సామాన్య ప్రజకు, విద్యాధికులకు కలగలేదు. తాము చూస్తూవుండగానే తమ ప్రియతమమైన పరిపాలకుడు, శుభచింతకుడు, సంస్కరణోద్యమ నాయకుడు గద్దెదిగిపోయినాడు ఆయన పశీలలో మరొకరినితెచ్చి, దుష్టులు– పరమమూర్ఖులు కలిసి, పట్టాభిషేకం చేశారు అట్టి పట్టాగట్టుకున్న రాజు వారసుడే ఇప్పుడు తోసివేయబడినవాడు.

కింగ్ అమానుల్లాఖాన్ తొలగింపుకు కారకులు సామ్రాజ్యవాదులు! ఇప్పుడు జహీషాను తొలగించిన ఉద్యమం వివరంటిదో, నాయకుడెటువంటివాడో మనకు తెలియదు. ముస్ముందు వినో కథలల్లి చెప్పబోతారు వాటి మరుగునవుండే నిజం సూక్ష్మగ్రాహులైన పాఠకులకు అర్థం కాకపోదు

ఆఫ్రాసియాసీమలలో, లాటిన్ అమెరికాలలో రాజ్యాలు తలకిందులుగావడం చూస్తూనేవున్నాం. వీటిలో కొత్తగావచ్చే రాజ్యాలు ఎన్ని ప్రగతిపూర్వమైనవో, మరెన్ని కేవలం రాజకీయదుండగుల వశమైనవో చెప్పడం కష్టం.

అందుకు ప్రజలు పేరిటనే చలామణి అవుతున్నారు. వీరు నటించే 'ప్రజారథాలు' సామాన్యంగా వ్యక్తులకైనపోతూవు బని ప్రజలే నడిపించే రథాలసంఖ్య అత్యల్పమైనవి కనీసం, వ్యక్తుల శకటంకతులు నడిపేరథాలు కొన్ని కదిలినా సంతోషిస్తాం. ఇప్పుడు ఆఫ్గన్‌సీమలో కదిలిన రథం ఆట్టిదేయయితేనంటే, ఆనందిస్తాం.

—

ఎరువు లివ్వాలి!

(3 వ పేజీతరువాయి)

మాత్రం ఫలితాన్నివ్వలేదు. అందువల్లనే రైతు దాన్ని విడవలేకున్నాడు. ఇప్పుడిప్పుడు పంటలో, నాణ్యతలో, వ్యవధిలో ధరలో, గిరాకీలో మొలగొలుకుతో పోటీపడగలిగినది, మించిపోగలిగినది, 'మషూరి' అనే గుర్తింపు రైతుకు కల్గినది; అందువల్లనే 'మషూరి' విశేషంగా వ్యాప్తి చెందుతున్నది; ముఖ్యంగా ఎడతాగుడు గల రైతులు దీనినే రైతు ఎన్నుకుంటున్నారు; నాలుగైదేళ్ళలో మొలగొలుకు స్థానాన్ని 'మషూరి' ఆక్రమించినా ఆశ్చర్యంలేదు. కాని వ్యవసాయశాఖ మాత్రం మొలగొలుకు, మషూరీను ప్రోత్సహించడంలేదు సరికదా ద్వేషభావంతో చూస్తున్నది. ఆయా ప్రదేశాల వాతావరణ పరిస్థితులు, అనుకూల ప్రతికూలాలు, రైతుల అనుభవాలు, స్థానికంగావున్న రకాల లాభాలు– ఇవేవీ గమనించకుండా, గుర్తించకుండా 'తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు' అని వ్యవసాయశాఖ అనడం మూర్ఖతే అవుతుంది. వీరి మూర్ఖత్వానికి రైతులు, అది కొత్పత్తి బలి కావలెనా?

ఎరువుల సరఫరాకు సంబంధించి వ్యవసాయశాఖ విధానం అన్యాయమైనది, ప్రమాదకరమైనది. వారి విధానాన్ననుసరించి అధికదిగుబడి రకాలకు మాత్రం ఎరువులిస్తే, దొంగసన్నలు, మొలగొలుకు వగైరాలకు ముగిస్తే, వుత్పత్తి పూర్తిగా పడిపోతుంది. విద్యుత్ కొరత, వర్షాభావానికి ఎరువుల కరువు తోడైతే, ఈ ఏడు పంటపూర్వాసపుతుంది ఎరువులకు బ్రోలు ధరకు లక్ష్యంగాక బీకబీమార్కెట్‌లో కొనలేక రైతు ఆందోళనచెందిపోతున్నాడు. ఉత్పత్తికి అవసరమైన ఎరువులనుకూడా సరఫరాచేయలేని ప్రభుత్వానికి ప్రాధ్యాన్యమెంటుకు నైతికమైన హక్కుండదు. రైతుల అలజడిని గుర్తించి, అన్ని వరికరకాలకు ఎరువులుయిచ్చేట్లు చూడవలసిందిగా కోరుతున్నాము. హైబ్రిడ్స్‌కు ఎకరాకు

అధ్యాపకుల సమ్మె: వివిధాభిప్రాయాలు

(2వ పేజీ తరువాయి)

ఉద్యమాన్ని పూర్తిన సమీక్షలో మా ప్రిన్సిపాలుగారి పాత్రను సరిగా అవగాహన చేసికొన్నట్లులేదు. మా ప్రిన్సిపాలుగారు, సాయంకాలాల ప్రిన్సిపాలుగారు మొదటి నుండి అధ్యాపక బృందంతో సహకరించడమేగాక, ఉద్యమంలో సంపూర్ణ భాగస్వాములైనారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలన్నిటిలో ఉద్యమంలో అధ్యాపకబృందంతో సహకరించిన వ్యవహారాధ్యాపకుల దళంలో మా ప్రిన్సిపాలు మొదటివారుగా, అధ్యాపకుల సమ్మె కారణంగా ఇంటర్మీడియట్ పరీక్షలు వి. ఆర్. కాలేజీలో నిర్వహించడం తనకు సాధ్యంకాదని బోర్డువారికి తెలియజేసిన మొదటి ప్రిన్సిపాలుగూడా వీరేనని తెలియజేయడానికి గర్విస్తున్నాము. ఈ పోరాటను గుర్తిస్తారని, అధ్యాపకులకు మీ సహకారాన్ని ఎప్పటివలెనే యికముందు కూడ అందిస్తారని ఆశిస్తున్నాము.''

గతవారం మేము వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ మొదట మొదట 'గోడమీది పిల్లివాటం'గా వుండినా, ఆ తర్వాత సమ్మెలో చేరాలని చేసిన వ్యాఖ్య మీద ఆ వ్యాఖ్య వివరణ యిది. ఆ మాత్రం వ్యాఖ్యనుకూడా సహించలేని సున్నితమైతే ఎట్లా? మా వ్యాఖ్యకు కారణం లేకపోలేదు; ఆధారం వుండకపోలేదు. సరే పోనీండి; అధ్యాపక సంఘమే ఈ వివరణయిస్తుంటే కంకణంలేని దురద కల్పించుకోవడమెందుకు?

* * *

ఇక రెండోభాగం-

ఎవరు వ్రాశారన్నది ముఖ్యం కాదు; ఏమి వ్రాశారన్నదే ప్రధానం. అందువల్ల పేర్లు యివ్వడంలేదు.

"ఆ తరగతులకి కాలేజి లెక్చరర్లుకూడా సమ్మెకు దిగారంటే సంతోషంగానూ, రిలే నిరాహారదీక్షల్లాంటి శాంతియుత మార్గాలను పట్టినారంటే ఆదర్శంగానూవుంది. వారి కోర్కెలు సమంజసమైనవే; సులభంగా పరిష్కరించదగినవే; ఏనాడో తీర్చివుండవలసినవి. అందులో రెండు అభిప్రాయాలకు అవకాశంలేదు. ఐతే మా పోట్లాట అనుమానం ఒక్కటే - లెక్చరర్లు ఈనాడు ఏ కోరికల కోసమైతే సమ్మెచేస్తున్నారో, వాటిని సాధించడానికి సమ్మెతప్ప మరొక మార్గంలేదా? నూటికిపదు కాలేజీకి ప్రభుత్వం యిచ్చిన గ్రాంట్లను మేనేజ్‌మెంటువారు 'వాతాపిజీర్ణం' చేసేసి లెక్చరర్లకు జీతాలివ్వడం మానేశారట. ఇదీ ఈ సమ్మెకు మూలకారణం. మరి ఆ అక్రమాన్ని ఎదుర్కోడానికి సక్రమంగా జీతాలివ్వని కాలేజీల్లోకూడా సమ్మె జరగాల్సిందేనా? జీతాలు యివ్వకపోవడం ఒప్పందాన్ని భంగపర్చడం (Breach of Contract)అవుతుంది గనుక, నిధులు దుర్వినియోగం చేయడం (Misappropriation of funds) నేరం గనుక, ఆ కాలేజిలెక్చరర్లుగాని, అధ్యాపక సంఘంగాని ఆ మేనేజ్‌మెంటుమీద కోర్టులో దావావేసి వారికి శిక్షపడేట్టు చేయొచ్చుకదా? అట్లానే ఏ కాలేజిలోనైనా నెలలనిండి జీతాలివ్వకపోతే వారి మీద చట్టబద్ధ చర్యలు తీసుకొనే అవకాశం వుందికదా? సమ్మెకంటే అది శక్తివంతమైన బలవత్తరమైన ఆయుధం కదా?

ఇంటి అద్దె ఆ చెప్పుల విషయంలో గవర్నమెంటు కాలేజి లెక్చరర్లకు ప్రయివేటు కాలేజి లెక్చరర్లకు తేడాలున్నాయని; ప్రయివేటు కాలేజీల్లోకూడా ఒక తరగతి లెక్చరర్లకి యిచ్చి, మరో వర్గం వారికి యివ్వడం లేదని సమ్మె కారణాల్లో ఒకటిగా చెప్తున్నారు. ఇదికూడా కోర్టులో తేల్చుకోదగినవ్యవహారంగా కనపడ్తాంది.

ప్రయివేటు కాలేజీలకు అదేపనిగా యిస్తున్న గ్రాంట్లు పూర్తిగా ప్రభుత్వమే భరించుకోవాలన్నది ప్రభుత్వ విధానం. దాన్ని సక్రమంగా అమలు జరపమని సమ్మె కోర్తున్నది. ఆ ఒప్పందం ప్రకారం స్థాపించబడిన కాలేజీలు, ప్రభుత్వం తన విధానం ప్రకారం నడవకపోతే-యింతక్కాదా కోర్టును శరణు వేడవచ్చునేమోనని కొంటాను.

ఇటువంటి పరిస్థితుల్లో, మరొకదారి కనిపించని అనివార్యస్థితిలో సమ్మెకు దిగడం న్యాయం, సమర్థనీయం కాలేజి లెక్చరర్లు యిప్పుడు చెప్తున్న అన్నికోర్కెలు కోర్టు ద్వారా తీర్తాయని నేను అనను కానీ, ఎక్కువభాగం - అందులో ముఖ్యమైనవి- ఆ విధంగా పరిష్కారం కావడానికి అవకాశముంది. అంత మాత్రాన నేను 'కోర్టుసమ్మె'ని కాను. కాలేజి లెక్చరర్లు కోర్టుకెక్కడం అసహ్యమే; కానీ ఈ తరుణంలో సమ్మెకు దిగడంకంటే అదే మేలుకదా!"

* * *

ఒక గవర్నమెంటు కాలేజి విద్యార్థి వ్రాసిన ఉత్తరం చూడండి-

"మాది గవర్నమెంటు కాలేజి. మా లెక్చరర్లకు సమ్మె చేయదగిన సమస్యలేవైనా వున్నాయోలేవోకాని, వారు మాత్రం యిప్పుడు ప్రయివేటు కళాశాలాధ్యాపకుల సమ్మెలో పాల్గొనడంలేదు. రెండు రోజులు మా పరీక్షలు సవ్యంగా జరిగిపోయిన తర్వాత ఒక ప్రయివేటు కాలేజినుండి కొందరు లెక్చరర్లు, విద్యార్థులు మా మీదికి దాడివచ్చారు; మమ్మల్ని పరీక్షలు బాయ్‌కాట్ చేయమన్నారు. యూనివర్సిటీ వారు అగస్టు 2 తేది నుండి మళ్ళీ పరీక్షలు పెట్టబోతున్నారని చెప్పారు. ఆ మాటతో మాలో కొందరికి నోరూరింది. సరే. బాయ్‌కాట్ అన్నారు వదికంది ఆ మాట అనేవ్వటికి ఆ గొంతు పెద్దదయింది. ఇక దాంతో కలవక తప్పేదేముంది? ఇష్టంలేకపోయినా అందరమూ ఆ ప్రవాహంలో కలిసిపోయాం.

కళాశాలనికి ఇప్పటి లెక్చరర్ల సమ్మెతో మాకుగాని, మా లెక్చరర్లకుగానీ ఎలాంటి సంబంధంలేదు. వారు ఏనాడూ మమ్మల్ని తమతో సహకరించమని, అడిగిందీలేదు; వారిబాబ్బందులు మాకు తెలియజేసిందీలేదు.

ఇది మా పోరాటంకాదు; ఇక మాకెందుకు ఆరాటం? మాకు సంబంధించనివాటి కోసం మేమెందుకు పరీక్షలు త్యాగం చేయాలో అర్థంకావడంలేదు. మళ్ళీ పరీక్షలు జరగబోతాయనే ఆశచూపి, మాలో కొందర్ని ఆ వేళలో యిరికించు కొని మమ్మల్ని అనవసరంగా హైరానాపెడుతున్నారీ ప్రయివేటు కాలేజి లెక్చరర్లు! రేపు మాకు మా లెక్చరర్లకు ఏదైనా సమస్యవస్తే ఈ లెక్చర్లు నోరెత్తుతుందా? ఏమీ మాకూ సంబంధంలేదు పొమ్మంటుంది. అంత నాత్సపు బాంధవ్యానికి మేము ఎక్కువగా బలైపోతున్నాం."

* * *

మరొకటాబు; విద్యార్థి వ్రాసింది కాదు-

"లెక్చరర్ల సమ్మె న్యాయసమ్మతమైందే! లేదన్ 'విద్యాసంవత్సరాన్ని కాపాడండి!' అని గావుకేకలు పెడుతున్నారు; కానీ ఆ పని చేయవలసినవాడు ఎవరు? మీరు వ్రాసేట్లు గోటితోపోయే వ్యవహారమిది; అనవసరంగా గొడ్డలిదాకా వచ్చింది!

అసలు విద్యాసంవత్సరం ఎక్కడుంది? బి. ఎస్. సి, బి. కాం సాధారణంగా పాసైనవారికి మన యూనివర్సిటీల్లో ఎం. ఎస్సి, ఎం. కాం. సీట్లు దొరకడం దుర్లభం. పాతికేళ్లుగా మనకు ఉత్తరాది విశ్వవిద్యాలయాలే శ్రీరామరక్షలయ్యాయి. ఇప్పటి కాలేజి లెక్చరర్లలో అధికసంఖ్యాకులు ఉత్తరాది విశ్వవిద్యాలయాల్లో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీలు పొందినవారే! ఈ సంవత్సరం ఇక్కడ బి. ఎస్. సి. పాసైన విద్యార్థి ఉత్తరాదికి వెళ్లి ఎం ఎస్సి చేరగలడనే ఆశలేదు. వారికెలాగూ ఆ దయిన్ ఇళ్ళర్ గోవిందా! ఇక ఇటు వెళ్ళైనా విద్యార్థులుంటారా, వారికి విద్యాసంవత్సరం ఎప్పుడు కావాలనుకొంటే అప్పుడే పెట్టుకోవచ్చు. కాబట్టి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా, అంధదృష్టితో తప్పుదారి పట్టిస్తుందనుకోవాలి.

పోతే- ఈ సమ్మెలో బాధపడేవి సంగతులు రెండున్నాయి. మొదటిది-లెక్చరర్లకూడా రిలే నిరాహారదీక్షలనే పొద్దున చేపట్టడం! అవి నవ్వులాటగా వుండేగాని, వారిసమ్మె తీవ్రతను తెలియజేయడంలేదు. రెండవది- లెక్చరర్లు కాలేజిగేట్లకు అడ్డం నిల్చొని పరీక్షలకు వెళ్ళే విద్యార్థులను బలవంతంగా ఆపడం. తమ విషయం చెప్పుకోవచ్చు, అగస్టు 2 తేదినుండి పరీక్షలుంటాయని విరించుకోవచ్చు; కానీ పరీక్షహాలులోవున్న విద్యార్థులను బయటికి లాక్కరావడం సమంజసంకాదు; కాలేజి లెక్చరర్లు చేయతగినపనికాదు".

——

ఉన్నమాట

(3వ పేజీకొరవ)

సాలు దంచుతారు. కృష్ణారావుగారికి అవి అనుభవైకవేద్యాలు కానే వున్నాయి. తాను పస్తులతో గడిపిన రోజులు వున్నాయన్నారు కృష్ణారావు. ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తిచేయడం ఆయనకు బ్రహ్మప్రళయమైందట. స్కూల్‌ఫైనల్ తర్వాత చదువుకోడానికి శక్తిలేక పశులకాపరిగా కొంతకాలం గడపవలసివచ్చిందని ఆయనే చెప్తున్నారు అటువంటివ్యక్తి ఇంత వున్నతస్థితికివచ్చినా, పేదరికాన్ని, పేదలను ఎట్లామరచిపోగలడు? కృష్ణారావు పేదల పక్షపాతి కావడానికి, పెద్దవారి ఆగ్రహానికి గురికావడానికి బహుశా ఇదే కారణంగా వుంటుంది. ఇందిరాగాంధీ సోషలిస్టు నినాదం ఇందిరాగాంధీకి ఎగతాళికావచ్చుకాని, కృష్ణారావుగారికిమాత్రం అది త్రికరణశుద్ధిగా నమ్మిన విశ్వాసం!

అతిశయోక్తి క్రిందకు రాకుంటే, స్వర్గీయ లాల్‌బహదూర్ లక్షణాలు కొన్ని కృష్ణారావుగారిలో కనపడతాయేమోననిపిస్తుంది. ఇంతకాలం వూరుకుండిన కృష్ణారావుగారు, ఇప్పుడు భూదానం చేయడానికి కారణమేమి? భూపరిమితులను సమర్థిస్తున్నపుడు, ఈ వుదారులే తమ భూములను ఎందుకు పంపకం చేయకూడదు అని భూస్వాములు సవాళ్ళు విసిరారట. అది దురుకు కల్గించినట్లుంది కృష్ణారావుగారికి. మరి తన ఆస్తిపాస్తులు, రాజకీయ జీవితాన్నిగూర్చి ఇప్పుడు వివరించుకోవలసిన అవసరం ఏమివచ్చింది? కృష్ణారావు సమైక్యవాది; వుద్యమంలో ఆయనమీద నీచంగా ఆరోపణలు చేయబడినాయి; ఆయన జవాబు చెప్పుకోలేని తరుణంలో ఆ భూత కల్పనలు ప్రచారమయ్యాయి. ఆయన లక్షలకు లక్షలు లంచం తీసుకొని, సమైక్యవాదాన్ని సమర్థిస్తున్నాడని ఆరోపించారట. ధన ప్రలోభానికి దాసోహమైన వాడికి, పదివేలైనా ఒక గుమ్మడి దబ్బు సమానంకాదని సమాధానపడి, తిట్టను చెప్పినట్లు ఓర్చుకొని వూరుకొండుమ. విశ్వాసము, చిత్తశుద్ధి, ఆత్మాభిమానంకలవారు ఎట్లా వూరుకుండగలరు? కృష్ణారావుగారు తనమీద జరిగిన నీచమైన ప్రచారానికి మానసికంగా ఎంతగా బాధపడిపోయినా ఆయన ఈ మాటలు చదివితే తెలుస్తుంది-

"నిజాయితీ పరుడైన ప్రజాసేవకుడికి ప్రభుత్వంలోగాని, వెలుపలగాని స్థానం వున్నట్లులేదు. నిజంగా, ఇది చాల ప్రమాదకరమైన ధోరణి. అవాస్తవమైన ఆరోపణల్లో నిజాయితీపరులెవరో, నీతిమాలినవారెవరో ప్రజలు గుర్తించలేని దౌర్భాగ్యస్థితి ఏర్పడింది. ప్రజాసేవారంగంలో నిజాయితీ పరుడైనవాడు శీలహత్యకు గురికాక తప్పడంలేదు. ప్రజాహితవన రంగంలో నైతిక విలువలకు అసలు విలువే లేకుండాపోయిందా అనిపిస్తుంది.

"నిజాయితీపరుడుగా పేరుబడిన వ్యక్తి ఒకపదవికి, ముఖ్యంగా మంత్రిత్వానికి వస్తే, అతని రాజకీయ ప్రత్యర్థి అసూయతోనో వ్యతిరేకతతోనో, నిరాధారమైన ఆరోపణలతో అతనిని అపకీర్తిపాలుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ అపవాదులు దావానలంవలె వ్యాపిస్తాయి ఒక్కడుకూడా నిజం తెలుసుకోడానికి ప్రయత్నించడు. వాస్తవమేమిటని ఒక్కడూ ఆలోచించడు. శీలహత్య Character assasination) నిందా ప్రచారం ఈరోజుల్లో ఒక సరదా అయిపోయింది. ఈ ధోరణి మన సంఘానికి, దేశానికికూడా తీరని నష్టం కల్గిస్తున్నది".

కృష్ణారావుగారి మానసిక వ్యథను చదివినప్పుడు, నాకు రాజ్యసభసభ్యుడు శ్రీ జనార్ధనరెడ్డి తలపుకు వచ్చారు. అయ్యో పాపం అని సానుభూతి పడడం తప్ప ఈ విషపూరిత వాతావరణంలో చేయగలిగేదేముంది? రాజకీయాల్లో వచ్చి కసాయీలు తయారవుతున్నారు.

——

సవరణ

20-7-73 జమీన్ రైతు 4-వ పేజీలోని "ఇండియన్ మెడికల్ ఇండస్ట్రీస్" వారి "సువర్ణ ముక్తావి గుటిక" ప్రకటనలో 240 మాత్రలు రూ. 26-00 లు అని పొరబాటు పడినది 40 మాత్రలు 26-00 రూపాయలు అని చదువుకొనవలెను.

మేనేజరు - జమీన్ రైతు.

సంతానములేనివారికి

చక్కని సదవకాశము

స్త్రీలకు గర్భాశయదోషములుండి గర్భము ధరించకపోయినను, చిన్న ఆపరేషను చేయించుకొన్నను యిబ్బందులతో బాధపడుతూ గర్భము రానివారికి, మా ఔషధము ఉపయోగించిన మాతృమూర్తులు కాగలరు.

పురుషులకు వీర్యకణములు సరిగా లేకపోయినను, ఇంద్రియపుష్టి తక్కువై లేవనిశక్తి తగ్గినను మా

"జీవకళామృతము"ను

ఉపయోగించి పరిపూర్ణ శక్తిగలవారై సంతానము కలిగించుటకు అర్హులగుదురు. 5-8-73 మరియు 6-8-73 "అజంతాలాడ్జి" (ట్రంకురోడ్డు) నెల్లూరులో మకాంచేసి ఔషధము యివ్వగలరు.

— పూర్తి వివరములకు —

డా॥ ఐ. అంకమ్మరావు A. R. A. C.

పేరాల

చీరాలపోస్టు - ప్రకాశంజిల్లా.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా: వెంకటగిరి తాలూకా, బెద్దాగుంట గ్రామ కాపురస్తుడు నిడిగంటి గుర్రయ్య నాయుడు కుమారుడు, నిడిగంటి వెంకయ్య నాయుడు దుర్వ్యసనములకులోనై మా పిత్రార్జితమును అమ్మకముచేయుటకు ప్రయత్నము చేయుచున్నాడని తెల్పుచున్నది. నేను ఆయన భార్యను. మాకు మగపిల్లవాడు, ఇద్దరు ఆడపిల్లలు. ఈ ముగ్గురు మైనరు పిల్లలు. నన్ను నా పిల్లలను పోషించక వెంకటగిరిలో వేరేవున్నాడు. గనుక మా పిత్రార్జితమును ఎవ్వరు కొనుగోలుచేసినను చెల్లనేరదు. అట్లా కొనుగోలుచేసిన కోర్టుకు బద్ధులుకాగలరని తెలుపడమైనది.

నిడిగంటి సుశీలమ్మ.

రామచంద్రపురం

ప్రి. డి. ము కోర్టులో

O. S. 127/70 E. P. 489/72

కట్టూరి సూర్యారావు -(డిహో) వాదీ.

నలాది సూర్యకాంతం వగైరా-

-(జెడిలు) ప్రతివాదులు.

పై నెంబరు డిక్రీ బాకీగాను యీదిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారు 4-9-1973 తేది పగలు 10-30 గంటల లగాయితు వేలం వేయుదురు. కావలసిన పాటదార్లు హాజరై పాడుకొనవచ్చును. మిగతావివరములు వాది అడ్వకేటుగారి ఆఫీసులోగాని, పై కోర్టు నాజరుగారి ఆఫీసులోగాని తెలుసుకొనవచ్చును.

—షెడ్యూలు—

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా సత్యవాడ గ్రామం తాలూకు 1, 2 ప్రతివాదులకు సంపూర్ణ హక్కుభుక్తములుగల స్థిరాస్థి వివరం:- తిరాయితీ పల్లం రీ॥ సర్వే నెం. 147/8 కు పూరాయ 1-32 ఖిలో దక్షిణ వైపు య0-66ట్లు 2,670-92 చ॥ మీ॥ హద్దులు:- [తూ]రోడ్డు, [ప] నలాది వెంకట్రామన్నగారి నెం 147/2 కు మెరక భూమి[ఉ] ఈ నెంబరులో బండారు రామన్న వగైరాల భూమి[ద]నలాది శ్రీరాములుగారి భూమి నడుమ హద్దులనడ్మగల య 0-66 ట్లు లేక 2 670-92 చ॥ మీటర్ల భూమిన్ని అందులో గల నానావిధ ఫలవృక్షములు, ఈజిమెంటు హక్కులున్నూ వేలంకాబడును!

వాది కిమ్మతు రూ 3800/-

అమీను కిమ్మతు రూ 5280

—దువ్వూరి ప్రభాకరమూర్తి, వాది అడ్వకేటు.

ఇండ్ల ఖాళీస్థలము అమ్మబడును

మునిసిపల్ వార్డు 5, తలుపు నెం 406, మొత్తం 12 సెంట్లు. ఇందుకు 30 గా గాని, 40 అంకణముల గాగాని, 4 లేక 3 ప్లాట్లుగా అమ్మబడును. గవర్నమెంటు బిల్డింగుల అనుమతి లభించుటకు వారి ప్రహారీగోడకు అనుకొనియున్నది మా స్థలము. రోడ్డుతట్టు 68 అడుగులు, స్థలము ప్రక్కన విద్యానవనములున్నవి. చల్లని గాలివచ్చు ప్రశాంతమైనది. స్థలమునకు 2, 3 తట్టు ప్రహరీగోడలున్నవి. ఆంగ్ల స్కూలు, గుడులకు, బజారుకు దగ్గర. రిజిస్ట్రారాఫీసులకు, స్కూళ్లకు మొ॥ వాటికి వుపయోగపడును. వీధిలో మునిసిపల్ నీటికొళాయి వున్నది. కొనదలచినవారు వారి పేరుగల అడ్రసు యిూక్రింది అడ్రసుకు వ్రాయవలెను. నేను వేగూరు రామమూర్తి కుమారుడు శ్రీనివాసులను, ఆంజనేయగుడి వీధి, సంతపేట, నెల్లూరులో వుండాను. వివరములకు వ్రాయుము

చిల్లర వెంకటశేషయ్య

52, ఉస్మాన్‌రోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు-17.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.)